



వలంటీర్లతో సమన్వయం



గుంటూరు, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు స్వచ్ఛందంగా సేవలందించేందుకు వలంటీర్లు నియమితులయ్యారు. అయితే ఈ వ్యవస్థని వైసీపీ సమన్వయకర్తలు దుర్వినియోగం చేస్తోన్నారు. వలంటీర్ల ద్వారా వచ్చే ఎన్నికల్లో తమకు రాజకీయంగా లబ్ధి చేకూర్చేలా నేతలు ప్రణాళికలు రూపొందించారు. ప్రతి ఇంటితో వలంటీర్లకు నేరుగా సంబంధం ఉన్న ఉంది. వారి క్లస్టర్ పరిధిలో ప్రతీ ఒక్కరి ఆధార్ నెంబర్లు కూడా ఉన్నాయి. వాటి ఆధారంగా చేసుకుని పోలింగ్ బూత్‌ల ఓటర్ జాబితాల్లో ఓటర్లు గుర్తించి వారికి సంబంధించిన సమస్త సమాచారాన్ని సేకరిస్తున్నారు. ఒక్కో వలంటీర్‌కి సమాచార సేకరణకు సంబంధించి ప్రత్యేక ప్రొఫార్మాను కూడా ఇచ్చారు. వాటిలో డోర్ నెంబరు, ఓటరు పేరు, కులం, ఉపకులం, ఓటరు ఐడీ నెంబరు, పీఎస్ నెంబరు, మొబైల్ నెంబరు, హోదా, ఇతర చిరునామాలో ఉన్న వారి వివరాలను పూర్తి చేయించి ఆ డేటాని తీసుకుంటున్నారు. కొన్ని రోజుల నుంచి వారి క్లస్టర్ పరిధిలో ఇంటింటికి వెళ్లి ఆరోగ్యశ్రీ కార్డులు డౌన్‌లోడింగ్ చేసుకోమని కోరుతున్నారు. పనిలో పనిగా ఇంట్లో అందరికి ఓట్లు ఉన్నాయా, లేవా ఒకసారి తుది ఓటర్ల జాబితాలో చూసుకోవాలని చెబుతున్నారు. అలా సమాచారాన్ని సేకరించి ఆ వివరాలను వైసీపీ సమన్వయకర్తల కార్యాలయాలకు చేర వేస్తున్నారు. ఈ డేటా ఆధారంగా గుర్తించే తటస్థ ఓటర్లను వారి వైపునకు తిప్పుకునేందుకు చర్యలు చేపట్టనున్నట్లు సమాచారం. సంక్షేమ పథకాలు ఇస్తామనో, వ్యక్తిగత పనులు చేసి పెడతామనో చెప్పి తమ వైపునకు తిప్పుకోవాలని వైసీపీ నేతలు చూస్తున్నారు. ఇదే సమయంలో ఇంకా ఓటర్ల జాబితాలో క్లెయిమ్‌లు దాఖలు చేసే అవకాశం ఉండటంతో తమకు అనుకూలంగా లేని వారి ఓట్లు తొలగించేందుకు గుట్టుచప్పుడు కాకుండా దరఖాస్తులు పెట్టించే అవకాశం లేకపోలేదు. ఈ విధంగా వలంటీర్లను సమన్వయం చేసుకుని ఓటర్లకు తమవైపు తిప్పుకునేందుకు వైసీపీ సమన్వయకర్తలు ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో సమన్వయకర్తలు వలంటీర్ల సేవలను పూర్తిగా సద్వినియోగం చేసుకుంటున్నారు. ఎన్నికల కార్యక్రమాలకు సంబంధించి వలంటీర్లను ఉపయోగించరాదని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. అయితే వాటిని పట్టించుకోని వైసీపీ సమన్వయకర్తలు అనధికారికంగా వలంటీర్లను ఉపయోగించి ఓటర్ల సమస్త వివరాలను సేకరిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ గెలిస్తేనే వలంటీర్లు ఉంటారు లేదంటే ఉద్యోగాలు పోతాయ్ అని చెప్తూ వారిని ఉపయోగించుకుంటున్నారు. ఓటర్ల సమస్త వివరాలను వలంటీర్ల ద్వారా సేకరించి అనుకూలురు ఎవరు.. వ్యతిరేకులు ఎవరు.. తటస్తులు ఎవరు.. ఎవరిని ఎలా లొంగ తీసుకోవాలి అని వైసీపీ నేతలు ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఈ క్రమంలో వలంటీర్లతో ప్రాంతాల వారీగా సమావేశాలు పెట్టి మరీ వారికి నేతలు ప్రత్యేకంగా ఆదేశాలు జారీ చేస్తున్నారు.


వలంటీర్లకు ఇచ్చిన ఫారంలు

- వైసీపీ సమన్వయకర్తలకు ఓట్ల సేవ
- ఓటర్ల సమాచారం కార్యాలయాలకు చేరవేత
- ఎపిక్ నెంబర్లు, పోలింగ్ బూత్, కులం, ఫోన్ నెంబర్ల సేకరణ
- ఎన్నికల్లో తమకు లబ్ధి చేకూర్చేలా వలంటీర్ల ద్వారా ఓటర్లపై ఒత్తిడి


వలంటీర్లను అడ్డు పెట్టుకుని ఎన్నికల్లో వైసీపీ సమన్వయకర్తలు తొండాట ఆడి గెలుద్దామని ఇప్పటి నుంచే అక్రమమార్గానికి తెర లేపారని పలువురు విమర్శిస్తున్నారు. అయితే దీనికి ఎన్నికల సంఘం ఏ విధంగా చెక్ పెడుతుందో చూడాలి.

తల పట్టుకుంటోన్న వలంటీర్లు..

గుంటూరు: ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ అధికార పార్టీ నేతల ఒత్తిళ్లు పెరుగుతుండటంతో కొందరు వలంటీర్లు తలలు పట్టుకుంటున్నారు. సంక్షేమ పథకాలను అర్హులకు అందించటంలో వలంటీర్లను నమ్ముకున్న ప్రభుత్వం, వచ్చే ఎన్నికల్లోనూ గెలుపు భారాన్ని కూడా వారిపైనే మోపేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఎన్నికల్లో వైసీపీని గెలిపించాల్సిన బాధ్యత మీదే అంటూ బాహాటంగానే ఆదేశాలు జారీ చేస్తున్నారు. మరోసారి అధికారంలోకి వస్తే వలంటీర్ల గౌరవ వేతనాలు పెరుగుతాయని కూడా ఆశచూపుతున్నారు. ఎన్నికల్లో వైసీపీ ఓడితే మీకే నష్టం.. మీ ఉద్యోగాలు ఊడతాయ్ అని హెచ్చరించి మరీ వారితో రాజకీయ పనులు చేయించుకుంటున్నారు. ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలను ఇస్తున్నాం.. ఇవి కొనసాగాలంటే వైసీపీకి ఓటు వేయాలంటూ ఓటర్లకు తెలిజేయాలని వలంటీర్లకు నేతలు ఆదేశాలు జారీ చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి గౌరవ వేతనం పొందుతున్న వలంటీర్లను పార్టీ కార్యకలాపాలకు వినియోగించటంపై విమర్శలు వ్యక్తమవుతున్నా అధికార పార్టీ నేతలు ఖాతరు చేయటం లేదు.

ఆధారాలు ఇచ్చినా.. అలాగే..

డబుల్ ఎంట్రీ ఓట్లను తొలగించని అధికారులు


వినుకొండ, మతుకుమల్లి ఓటరు జాబితాలో బ్రహ్మయ్య ఓటు
మతుకుమల్లిలో నాగరాజుకు 890, 891 సీరియల్ నెంబర్‌లోని ఓట్లు

శావల్యాపురం, ఫిబ్రవరి 3: ఓటర్ల తుది జాబితాలోనూ అవకతవకలు అలాగే ఉన్నా యి. గతంలోనే ఓటర్ల జాబితాలోని అక్రమాలను గుర్తించిన టీడీపీ నాయకులు ఆధారాలను అందజేశారు. తుది జాబితాలో డబుల్ ఎంట్రీలు తదితర అక్రమాలు తొలిగిపోయి పక్కాగా ఓటర్ల జాబితాలను అధికారులు రూపొందిస్తారని ఆశించిన వారికి నిరాశే ఎదురైంది. మండల పరిధిలోని ఓట్ల అక్రమాలపై పక్కా ఆధారాలు చూపించినా అధికారులు తొలగించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మండలంలోని మతుకుమల్లి ఓటరు జాబితాలో 10 డబుల్ ఎంట్రీలున్నట్లు జనవరి 7న ఇన్‌చార్జి తహసీల్దార్ వెంకటనాగరాజుకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఆపై ఆన్‌లైన్‌లో ఫాం-7 దరఖాస్తులు కూడా పెట్టారు. అయినా డబుల్ ఎంట్రీల్లో మార్పులు లేవని ఇటీవల విడుదలైన తుది ఓటర్ల జాబితాను చూస్తే తెలుస్తోంది. వినుకొండ 8 వార్డు వైసీపీ కౌన్సిలర్ పాపసాని బ్రహ్మయ్యకు వినుకొండ జాబితాలో ఎస్‌జడ్‌వో 0085571 నెంబర్‌తో ఓటుంది. ఆయనకే మతుకుమల్లిలో కూడా ఎస్‌జడ్‌వో 2119279 నెంబర్‌తో మరో ఓటుంది. మతుకుమల్లిలో కుంచేటి నాగరాజుకు 890, 891 నంబర్లలో పక్కపక్కనే ఓట్లున్నాయి. గుంటూరు గోపి, ఉదయగిరి యలమందకు మతుకుమల్లిలోనే రెండు వార్డులలో ఓట్లున్నాయి. ఎర్రగుంట్ల లావణ్య, రావులకొల్లు శ్రీనివాసరావు, రాజారపు మౌనిక, మాగులూరి అనూష, శివాది లక్ష్మి, పులుగుజ్జు హేమంత్‌లకు మతుకుమల్లితో పాటు ఇతర ప్రాంతాలలో కూడా ఓట్లున్నాయి. దీనిపై బీఎల్వో కరిముల్లాను ప్రశ్నించగా డబుల్ ఎంట్రీలు ఉన్నట్లుగా విచారణలో తేలిందని, దీనిపై తహసీల్దార్ కార్యాలయానికి 10 రోజుల క్రితమే నివేదిక అందజేశామన్నారు. ఎన్నికల సంఘం అధికారులు స్పందించి డబుల్ ఎంట్రీలు తొలగించేలా తగినచర్యలు తీసుకోవాలని తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి చింతా గంగయ్య డిమాండ్ చేశారు.

టీడీపీతోనే బీసీలకు రాజ్యాధికారం

- వైసీపీ పాలనలో కేసులు.. వేధింపులు
- ప్రజల కోసం ప్రత్యేకంగా యూత్, హెల్త్ పాలసీలు
- దాచేపల్లి జయహో బీసీ సభలో మాజీ ఎమ్మెల్యే యరపతినేని

పిడుగురాళ్ల, దాచేపల్లి, ఫిబ్రవరి 3: టీడీపీతోనే బడుగు బలహీనవర్గాలకు రాజ్యాధికార హక్కు కలిగిందని గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. శనివారం దాచేపల్లిలో జయహో బీసీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ ఆవిర్భావంతో సామాన్యులైన ఎందరో అత్యున్నత పదవులు పొందారన్నారు. నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో బీసీలపై హత్యలు, దాడులు, అక్రమ కేసులు మినహా జరిగిన అభివృద్ధి ఏమీలేదన్నారు. గురజాలలో కాసు మహేష్‌రెడ్డి అక్రమ మైనింగ్‌తో 8 మంది చిన్నారులు మృత్యువాత పడగా మరో 11 మంది టీడీపీ కార్యకర్తలను పొట్టన పెట్టుకున్నారన్నారు. గురజాల కౌన్సిలర్ నీలంరాజును ఎమ్మెల్యే కాసు బెదిరింపులకు పాల్పడటం ఏమిటని ప్రశ్నించారు. చేసిన పనికి కూలి అడిగిన నీలకంఠబాబును పేగులు బయటకు వచ్చేలా పొడిచి హత్య చేశారన్నారు. టీడీపీ హయాంలో ఎంపీపీ, జడ్పీటీసీ పదవులు ఓసీలకు రిజర్వు అయినా బీసీ అభ్యర్థులనే నిలబెట్టిన విషయాన్ని గుర్తుచేశారు. టీడీపీ పాలనలో గురజాల నియోజకవర్గంలో వైసీపీకి చెందిన ఏ ఒక్కరిపై కూడా దాడులు, అక్రమ కేసులు పెట్టలేదన్నారు. గురజాల నియోజకవర్గానికి సంబంధించి యూత్ పాలసీ ఏర్పాటు చేసి పరిశ్రమలను తీసుకొచ్చి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ప్రతిఒక్కరి ఆరోగ్యం కొరకు హెల్త్ పాలసీని తీసుకొచ్చి పాలసీ రుసుమును తానే చెల్లించి 10 లక్షల వరకు చికిత్స పొందే అవకాశాన్ని కల్పిస్తానని హామీ ఇచ్చారు. హజ్‌యాత్రకు వెళ్లేవారికి సాయం అందిస్తానన్నారు. 8న మాచవరం, 9న గురజాలలో జయహో బీసీ, 13న దాచేపల్లిలో మైనార్టీల ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. సభలో గుంటుపల్లి నాగేశ్వరరావు, వసంత సత్యనారాయణ, కర్నాటి వరలక్ష్మి, మేకల సాంబశివరావు, ముశ్యం శ్రీను, మద్దిరాల గంగాధర్, బొమ్మనబోయిన నాగరాజు, బత్తుల రాంబాబు, అక్కినపల్లి బాలయ్య, చింతపల్లి హసన్ అహ్మద్, బెల్లంకొండ భద్రి, జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, బడిగుంచల వెంకటేశ్వర్లు, అడపా శ్రీను, కామిశెట్టి రమేష్, తదితరులు పాల్గొన్నారు.


టీడీపీ మేనిఫెస్టోను చూపుతున్న యరపతినేని శ్రీనివాసరావు

ప్రతి నెలా మా సంస్థ నుంచి ఒక సినిమా

టీజీ విశ్వప్రసాద్




రవితేజ హీరోగా కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో రూపొందిన 'ఈగల్' చిత్రం ఈ నెల 9న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర నిర్మాత టీజీ విశ్వప్రసాద్ సినిమా విశేషాలను మీడియాకు వెల్లడించారు.

● మేం నిర్మించిన 'ధమాకా' మాస్ ఎంటర్‌టైనర్ అయితే, 'ఈగల్' స్టయిలిష్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్. కంటెంట్ అద్భుతంగా ఉంటుంది. ఆడియన్స్‌ను అలరించే అంశాలు ఎన్నో ఉన్నాయి. రవితేజ చాలా కొత్తగా కనిపిస్తారు.

● ఈ సినిమాను జనవరిలో విడుదల చేయాలనుకున్నాం. కానీ పరిశ్రమ మేలుని దృష్టిలో పెట్టుకుని ఫిబ్రవరికి వెళ్లాం. ట్రేడ్ విషయానికి వస్తే అప్పుడు మేం సెకండ్ బెస్ట్. ఇప్పుడు నంబర్ వన్. మిగతా చిత్రాలు రీచ్ దేనికదే. ఈ ఏడాది మా సంస్థ నుంచి కనీసం 15 సినిమాలు విడుదలవుతాయి. అవి పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉన్నాయి. ప్రొడక్షన్‌లో దాదాపు 6 చిత్రాలు ఉన్నాయి. అలాగే దాదాపు నాలుగు సినిమాలు అమెరికాలో చేస్తున్నాం. ప్రతి నెలా మా సంస్థ నుంచి ఒక చిత్రం విడుదల కానుంది. ఈ ఏడాది 50 చిత్రాల మైలు రాయిని అందుకుంటామని భావిస్తున్నాం.

ఆపరేషన్ తేదీ మళ్లీ మారింది



వరుణ్ తేజ్ నటించిన తొలి హిందీ చిత్రం 'ఆపరేషన్ వాలెంటైన్' విడుదల తేదీ మళ్లీ మారింది. వైమానిక దళ వీరుల అలుపెరుగని పోరాటాన్నీ, దేశాన్ని రక్షించడంలో వారు ఎదుర్కొంటున్న సవాళ్లను అద్భుతంగా ఆవిష్కరించే ఈ చిత్రాన్ని మొదట గత ఏడాది డిసెంబర్ 8న విడుదల చేయాలనుకున్నారు. అ తర్వాత వాయిదా వేశారు. మళ్లీ ఫిబ్రవరి 16న విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. ఆ డేట్ కూడా మారింది. మార్చి ఒకటిన ఈ చిత్రం విడుదల కానుందని తాజాగా వెల్లడించారు. తెలుగు, హిందీ భాషల్లో రూపుదిద్దుకొన్న ఈ చిత్రంలో మానుషి చిల్లర్ రాడార్ ఆఫీసర్‌గా నటించారు. శక్తి ప్రతాప్ సింగ్ హుడా దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని సోనీ పిక్చర్స్, రినైసన్స్ పిక్చర్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.

మంచి కంటెంట్‌తో...



చైతన్యా రావు, భూమి శెట్టి జంటగా నటించిన చిత్రం 'షరతులు వర్తిస్తాయి'. కుమారస్వామి దర్శకత్వంలో నాగార్జున సామల, శ్రీష్ కుమార్, డాక్టర్ కృష్ణకాంత్ చిత్రజల్లు నిర్మించిన ఈ చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధమైంది. ఈ సినిమా టీజర్‌ను శనివారం జరిగిన కార్యక్రమంలో దిల్ రాజు విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ 'ఒక మంచి కాన్సెప్ట్ తీసుకుని 'షరతులు వర్తిస్తాయి' చిత్రాన్ని నిర్మించారు. సాంగ్, టీజర్ చూశాను. బాగున్నాయి. ఇదొక మంచి సినిమా అవుతుందని ఆశిస్తున్నా' అన్నారు. దర్శకుడు కుమారస్వామి మాట్లాడుతూ 'ప్రేక్షకులకు చిన్న సినిమా, పెద్ద సినిమా అనే తేడా ఉండదు. మంచి కంటెంట్ ఉంటే తప్పకుండా చూస్తారు. మా సినిమాలో అది ఉంది. ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారని నమ్ముతున్నాం' అన్నారు. 'నేను కరీంనగర్ వాసిని. పరిశ్రమలో నటుడిగా ఎదిగి మళ్లీ కరీంనగర్ వెళ్లి షూటింగ్ చేయడం ఓ అచీవ్‌మెంట్‌గా ఉంది' అన్నారు చైతన్యారావు.

లక్కీ భాస్కర్ కథ ఏమిటి?



తెలుగులోనూ అభిమానుల్ని సంపాదించుకొన్న మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్. తన తాజా చిత్రం 'లక్కీ భాస్కర్' కోసం సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో చేతులు కలిపారు. వెంకీ అట్లూరి ఈ చిత్రానికి దర్శకుడు. దుల్కర్ తన పన్నెండేళ్ల నట జీవితాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా 'లక్కీ భాస్కర్' చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. మగధ బ్యాంకులో క్యాషియర్‌గా పని చేస్తున్న లుక్‌లో దుల్కర్ కనిపించారు. 80ల కాలం నాటి బొంబాయి నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతోందని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రం షూటింగ్ శరవేగంతో జరుగుతోంది. ప్రేక్షకుల అంచనాలకు ఏ మాత్రం తగ్గకుండా అద్భుతమైన చిత్రాన్ని అందించడం కోసం దర్శకనిర్మాతలు కృషి చేస్తున్నారు. మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని తెలుగు, మలయాళ, తమిళ, హిందీ భాషల్లో విడుదల చేయడానికి నిర్మాతలు సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ప్లాన్ చేస్తున్నారు.

ప్రేక్షకులకు ముఖ్య గమనిక



విరాన్ ముత్తంశెట్టి హీరోగా పరిచయమవుతున్న చిత్రం 'ముఖ్య గమనిక'. సినిమాటోగ్రాఫర్ వేణు మురళీధర్ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. లావణ్య కథానాయిక. ఈ చిత్రం ట్రైలర్‌ను నిర్మాత బన్నీవాసు విడుదల చేసి సినిమా ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ 'హీరో పాత్రలో విరాన్ అద్భుతంగా నటించాడు. పాటలకు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది' అన్నారు. నిర్మాతలు రాజశేఖర్, సాయికృష్ణ మాట్లాడుతూ 'వేణు అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు. కిరణ్ నేపథ్య సంగీతం ఆకట్టుకుంటుంది' అని చెప్పారు.

హనీమూన్ ప్రేమగీతం



చైతన్యరావు, హెబ్బాపటేల్ జంటగా నటించిన చిత్రం 'హనీమూన్ ఎక్స్‌ప్రెస్'. తనికెళ్ల భరణి, సుహాసినీ కీలకపాత్రలు పోషించారు. బాల రాజశేఖరుని దర్శకత్వంలో కేకేఆర్, బాలరాజ్ నిర్మించారు. సంగీత దర్శకుడు కల్యాణి మాలిక్ స్వరపరచిన హృద్యమైన ప్రేమగీతాన్ని శనివారం రచయిత విజయేంద్రప్రసాద్ చేతుల మీదుగా విడుదల చేసింది. ఈ గీతాన్ని అనురాగ్ కులకర్ణి ఆలపించారు.

హనుమాన్ బాటలో ఆదిపర్వం



మంచు లక్ష్మి ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'ఆదిపర్వం'. సంజీవ్ మేగోటి దర్శకత్వంలో ఎంఎస్‌కే నిర్మిస్తున్నారు. 1970 నేపథ్యంలో సాగే పీరియాడిక్ డ్రామా ఇది. "అమ్మోరు, అరుంధతి' చిత్రాల తరహాలోనే ఆదిపర్వం లోనూ గ్రాఫిక్స్ హైలెట్‌గా నిలుస్తాయని, 'హనుమాన్' చిత్రం లానే 'ఆదిపర్వం' కూడా ఘన విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంద'ని దర్శకుడు తెలిపారు. ఈ చిత్రంలో నాగులాపురం నాగమ్మ పాత్రలో మంచు లక్ష్మి నటవిశ్వరూపం చూడొచ్చని నిర్మాత చెప్పారు.

దిక్సూచి DIKSUCHI

ఎన్ఐఎస్ఎంలో పీజీ ప్రోగ్రామ్



ముంబైలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సెక్యూరిటీస్ మార్కెట్స్(ఎన్ఐఎస్ఎం)- 'పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్ ఇన్ సెక్యూరిటీస్ మార్కెట్స్'లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇది వీకెండ్ ప్రోగ్రామ్. దీని వ్యవధి 15 నెలలు. ఈ ప్రోగ్రామ్‌లో పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్, ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజరీ, రీసెర్చ్ అనాలిసిస్ అనే మూడు స్పెషలైజేషన్‌లు ఉన్నాయి. వర్కింగ్ ప్రొఫెషనల్స్‌కు ఈ ప్రోగ్రామ్ అనువుగా ఉంటుంది.

అర్హత-ఎంపిక: ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. డిగ్రీ సర్టిఫికెట్, మార్కుల పత్రాలు దరఖాస్తుకు జతచేయాలి. ఇంగ్లీష్‌లో వెర్బల్, రిటెన్ కమ్యూనికేషన్ స్కిల్స్ ఉండాలి. వయోపరిమితి నిబంధనలు లేవు. అకడమిక్ ప్రతిభ, ఆన్‌లైన్ పర్సనల్ ఇంటర్వ్యూల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

ముఖ్య సమాచారం

- **దరఖాస్తు ఫీజు:** రూ.500
- **దరఖాస్తుకు చివరి తేదీ:** మార్చి 28
- **వెబ్‌సైట్:** www.nism.ac.in

ఐఐటీ గాంధీనగర్‌లో పీహెచ్‌డీ

గాంధీనగర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ)- పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. రాత పరీక్ష, ఇంటర్వ్యూల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

విభాగాలు: బయలాజికల్ సైన్సెస్ అండ్ ఇంజనీరింగ్, కెమికల్ ఇంజనీరింగ్, కెమిస్ట్రీ, సివిల్ ఇంజనీరింగ్, కాగ్నిటివ్ అండ్ బ్రెయిన్ సైన్సెస్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్-ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, ఎర్త్ సైన్సెస్-ఎర్త్ సిస్టమ్స్ సైన్స్ అండ్ ఆర్కియలాజికల్ సైన్సెస్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్-సొసైటీ అండ్ కల్చర్, మెటీరియల్స్ ఇంజనీరింగ్, మేథమెటిక్స్, మెకానికల్ ఇంజనీరింగ్, ఫిజిక్స్.

అర్హత: గుర్తింపు పొందిన కళాశాల నుంచి సంబంధిత విభాగంలో కనీసం 55 శాతం మార్కులతో ఎంఏ/ఎమ్మెస్సీ/బీటెక్/ఎంటెక్/బీఎస్(ఐసర్/ఐఐఎస్సీ)/బీఎస్-ఎంఎస్(ఐసర్)ఉత్తీర్ణులై ఉండాలి. నెట్/గేట్ అర్హత ఉన్నవారికి; సీఎఫ్‌టీఐ సంస్థల నుంచి కనీసం 8 సీజీపీఏతో బీఈ/బీటెక్ ఉత్తీర్ణులకు; ఐఐటీలు, ఐసర్లు, ఐఐఎస్సీ నుంచి 8 సీజీపీఏతో పీజీ/ఎంఎస్ పూర్తిచేసినవారికి సంస్థ ఫెలోషిప్ ఇస్తుంది.

ముఖ్య సమాచారం

- **దరఖాస్తు ఫీజు:** జనరల్ అభ్యర్థులకు రూ.300; దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.150
- **దరఖాస్తుకు చివరి తేదీ:** మార్చి 20
- **వెబ్‌సైట్:** iitgn.ac.in

అప్లయిడ్ స్టాటిస్టిక్స్‌లో పీజీ డిప్లొమా

కోల్‌కతాలోని ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్(ఐఎస్ఐ)- పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ అప్లయిడ్ స్టాటిస్టిక్స్ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇది ఏడాది వ్యవధి గల ఆన్‌లైన్ ప్రోగ్రామ్. ఇందులో రెండు సెమిస్టర్లు ఉంటాయి. గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులు దరఖాస్తు చేసుకోవచ్చు. హైస్కూల్ స్థాయి మేథమెటిక్స్‌లో ప్రావీణ్యం ఉండాలి. అకడమిక్ మెరిట్, అసెస్‌మెంట్ టెస్ట్ ఆధారంగా అడ్మిషన్స్ ఇస్తారు.

ప్రోగ్రామ్ వివరాలు

- మొదటి సెమిస్టర్‌లో బేసిక్ స్టాటిస్టిక్స్, బేసిక్ ప్రాబబిలిటీ, స్టాటిస్టికల్ మెథడ్స్, సర్వే శాంపిలింగ్, ఇంట్రడక్షన్ టు అఫీషియల్ స్టాటిస్టికల్ సిస్టమ్, స్టాటిస్టిక్స్ అండ్ ఎకానమీ కోర్సులు ఉంటాయి.
- రెండో సెమిస్టర్‌లో అఫీషియల్ స్టాటిస్టిక్స్, డేటా సైన్స్ స్పెషలైజేషన్‌లు ఎంచుకోవాలి.
- ప్రోగ్రామ్‌లో భాగంగా లెక్చర్లు, క్విజ్‌లు, అసైన్‌మెంట్లు, ఇంటరాక్షన్ సెషన్స్, కెరీర్ వర్క్‌షాప్‌లు, మెంటార్‌షిప్ సెషన్స్ ఉంటాయి.
- **దరఖాస్తు సబ్మిషన్‌కు చివరి తేదీ:** ఫిబ్రవరి 18
- **అసెస్‌మెంట్ టెస్ట్ తేదీ:** ఫిబ్రవరి 25
- **వెబ్‌సైట్:** www.isical.ac.in

నిమ్‌హాన్స్‌లో సర్టిఫికెట్ కోర్సు



బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరో సైన్సెస్(నిమ్‌హాన్స్)- 'బేసిక్స్ ఆఫ్ యోగ థెరపీ ఫర్ మెంటల్ హెల్త్ ప్రొఫెషనల్స్' కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇది సర్టిఫికెట్ కోర్సు. ఇందులో 100 సీట్లు ఉన్నాయి. అకడమిక్ మెరిట్, అనుభవం ఆధారంగా అడ్మిషన్స్ ఇస్తారు. కోర్సు వ్యవధి ఒక నెల. రోజుకి రెండు గంటలు చొప్పున వారానికి అయిదు రోజులు ఆన్‌లైన్ ట్రెయినింగ్ ఉంటుంది. సోమవారం నుంచి శుక్రవారం వరకు ప్రతిరోజూ సాయంత్రం నాలుగుంబావు నుంచి ఆరుంబావు వరకు ట్రెయినింగ్ సెషన్స్ నిర్వహిస్తారు. కోర్సు చివరలో ఒక రోజు ఆఫ్‌లైన్ వర్క్‌షాప్ నిర్వహిస్తారు.

అర్హత: గుర్తింపు పొందిన కళాశాల నుంచి ఎంబీబీఎస్/బీఏఎంఎస్/బీహెచ్‌ఎంఎస్/బీఎన్‌వైఎస్/బీయూఎంఎస్/బీఎస్ఎంఎస్ ఉత్తీర్ణతతోపాటు మెంటల్ హెల్త్ క్లినికల్ సర్వీసెస్ విభాగాల్లో పని చేస్తున్నవారు అప్లయ్ చేసుకోవచ్చు. (పీహెచ్‌డీ/ఎమ్మెస్సీ/ఎంఫిల్)(సైకియాట్రీ/క్లినికల్ సైకాలజీ/సైకియాట్రిక్ సోషల్ వర్క్/సోషల్ వర్క్/సైకియాట్రిక్ నర్సింగ్) ఉత్తీర్ణులు; కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు సహా ఆర్మ్‌డ్ ఫోర్సెస్, ఎన్‌జీఓ సంస్థలు స్పాన్సర్ చేసిన అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

- **దరఖాస్తుకు చివరి తేదీ:** ఫిబ్రవరి 24
- **ప్రోగ్రామ్ ప్రారంభం:** మార్చి 1 నుంచి
- **ఈ-మెయిల్:** yogaforstress.nimhans@gmail.com
- **వెబ్‌సైట్:** nimhans.ac.in

'దిక్సూచి' వెబ్ పేజీలో..
సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.
లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/GUALukCలో చదవండి.

అమరావతిని విస్మరించడం తగదు

● 1509వ రోజుకు చేరుకున్న రైతుల ఆందోళనలు



వెంకటపాలెం రైతు ధర్నా శిబిరంలో బిల్డ్ అమరావతి అంటూ నినాదాలు చేసున్న మహిళలు

తుళ్లూరు ఫిబ్రవరి 3: విశాఖను రాజధాని చేసే సంగతి తరువాత.. ముందు రైల్వేజోన్ ఏర్పాటు చూడాలని అమరావతి రాజధానికి 33వేల ఎకరాలు త్యాగంచేసిన రైతులు పేర్కొన్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేస్తుంటే సీఎం జగన్‌రెడ్డికి చలనం లేదన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడపించాల్సి ఉండగా అథోగతిపాలుజేశాడన్నారు. బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, రైతుకూలీలు చేస్తున్న ఆందోళనలు శనివారం నాటికి 1509వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా రైతు ధర్నా శిబిరాల నుంచి వారు మాట్లాడుతూ రాష్టానికి సంపదనిచ్చే అమరావతిని నిర్వీర్యం చేయటం పెద్ద తప్పిదమన్నారు. మూడు పంటలుపండే భూమిని రాజధాని కోసం ఇస్తే అడవిని చేశాడన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో దాదాపు 9వేల కోట్ల అమరావతి నిర్మాణ పనులు జరిగాయన్నారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తీర్పును గౌరవించి రాజధాని అమరావతి అభివృద్ధిని కొనసాగించాలన్నారు. అమరావతి వెలుగు కార్యక్ర మం కొనసాగింది. దీపాలు వెలగించి బిల్డ్ అమరావతి అంటూ నినాదాలు చేశారు. తుళ్లూరు, వెలగపూడి, మందడం, వెంకటపాలెం, నెక్కల్లు, అనంతవరం, ఉద్దండ్రాయునిపాలెం తదితర రాజధాని గ్రామాల్లో మూడు రాజధానులకు వ్యతిరేకంగా ఆందోళనలు, నిరసన దీక్షలు కొనసాగాయి.

మెగా డీఎస్సీ కాదు.. దగా డీఎస్సీ

● మాజీ ఎమ్మెల్యే యరపతినేని



పిడుగురాళ్ల, ఫిబ్రవరి 3: పాద యాత్ర సమయంలో అధికారం కోసం జగన్ నిరుద్యోగులకు ఆశలు కల్పించి అధికారంలోకి వచ్చాక నిరాశే మిగిల్చాడని గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పాదయాత్ర సమయంలో తాము అధికారంలోకి రాగానే 23 వేల ఖాళీలతో మెగా డీఎస్సీ వేస్తామని చెప్పిన జగన్ ఇప్పుడు ఐదేళ్లకు మాటమార్చి ఆరువేల పోస్టులతో డీఎస్సీ అంటూ హడావుడి చేయడం దగా అని అన్నారు. జనవరి 1వ తేదీన జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి ఐదేళ్లలో ఎవరికి ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో 50,892 ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలను గుర్తించగా జగన్‌మాత్రం 6 వేల మందితోనే డీఎస్సీ అంటూ చేతులు దులుపుకొంటున్నారన్నారు. నిరుద్యోగుల ఆశలపై జగన్, మంత్రి బొత్స సత్యనారాయణ నీళ్లు చల్లారన్నారు. దేశవ్యాప్తంగా 11 శాతం నిరుద్యోగం ఉంటే జగన్ నిర్వాకం వల్ల రాష్ట్రంలో నిరుద్యోగ శాతం 24కు పెరిగిందన్నారు. రాష్ట్రాన్ని నిరుద్యోగాంధ్రప్రదేశ్‌గా, మద్యాంధ్రప్రదేశ్, గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనత జగన్‌దేనన్నారు. ఉద్యోగాలు లేక 1,745 మంది యువత బలవన్మరణానికి పాల్పడ్డారన్నారు. ముఖ్యమంత్రి విద్యార్థులకు జగన్ మామ కాదు.. సైకో మామ అని, జనాలను తరలించేందుకు బస్సులు కావాలనే ఉద్దేశంతో పరీక్షలను కూడా వాయిదా వేశారంటే వైసీపీ నేతల పిచ్చి పరాకాష్టకు చేరిందన్నారు.

వైసీపీ నేతల కనుసన్నల్లో గంజాయి స్మగ్లింగ్

● టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ



నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 3: వైసీపీ నేతల కనుసన్నలలో గంజాయి స్మగ్లింగ్ విచ్చలవిడిగా జరుగుతోందని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు శనివారం ఓ ప్రకటనలో ఆరోపించారు. ఇప్పటివరకు అధికార పార్టీ నాయకులు చేసే గంజాయి స్మగ్లింగ్‌లో కొందరు పోలీసులు కూడా భాగస్వామ్యం ఉండడం దారుణం అన్నారు. గంజాయి మాఫియాకి ఏపీ సర్కార్ పెద్దల అండదండలు ఉన్నాయని తెలిసిన పోలీసులు స్మగ్లర్లకు అనుకూలంగా మారడం దుర్మార్గమన్నారు. 22 కిలోల గంజాయితో కాకినాడ ఏపీ ఎస్పీ మూడవ బెటాలియన్ హెడ్ కానిస్టేబుల్ హైదరాబాద్ పోలీసులకు పట్టుపడటం పోలీసుల స్మగ్లింగ్ పాల్పడుతున్నారనటానికి నిదర్శనం అన్నారు. రాష్ట్రంలో గంజాయి స్మగ్లింగ్ డబ్బు మొత్తం తాడేపల్లి ప్యాలెస్‌కే తరలిపోతుందని ఆరోపించారు. టీడీపీ పాలనలో రాష్ట్రం పెట్టుబడులలో ప్రథమ స్థానంలో నిలిస్తే నేడు జగన్‌రెడ్డి పాలనలో గంజాయి స్మగ్లింగ్‌ల రాష్ట్రం ముందు వరుసల నిలవడం సిగ్గుచేటన్నారు. సంక్షేమం పేరుతో జగన్‌రెడ్డి ఒక చేత్తో రూపాయి ఇస్తూ మరో చేత్తో వంద రూపాయలు దోచుకుంటున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేయాలి..

● లేదంటే జగన్మోహనరెడ్డికి గుణపాఠం తప్పదు

● పౌరహక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలుకా చంద్రశేఖర్



సమావేశంలో మాట్లాడుతున్న పౌరహక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలుకా చంద్రశేఖర్ తదితరులు

నరసరావుపేట టౌన్, ఫిబ్ర వరి 3: ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 2023ను రద్దు చేయక పోతే జగన్మోహనరెడ్డి ప్రభు త్వానికి వచ్చే ఎన్నికల్లో గుణ పాఠం తప్పదని పౌరహక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలు కా చంద్రశేఖర్ అన్నారు. శని వారం పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలోని కోటప్ప కొండ రోడ్డులో ఉన్న సీపీఎం కార్యాలయంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 2023ను రద్దు చేయాలని రౌండ్‌టేబుల్ సమావేశం పీడీఎం ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి రైతులను, ఆస్తులు గలవారి హక్కులను హరించి పెద్దపెద్ద కార్పొరేట్ శక్తులకు భూములను అప్పగించే దాంట్లో భాగమే ఈ చట్టం అన్నారు. ఈ చట్టాన్ని రద్దు చేయకపోతే రైతులు ఈప్రభుత్వానికి గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. పీడీఎం జిల్లా అధ్యక్షుడు షేక్ మస్తాన్‌వలి అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం ప్రజా వ్యతిరేక భూమి హక్కు చట్టం ఏపీ ల్యాండ్ టైటిలింగు యాక్ట్ 2023 రద్దు చేయాలని తీర్మానించింది. కార్యక్రమంలో పీడీఎం రాష్ట్ర నాయకుడు వై.వెంకటేశ్వరరావు, జి.రామకృష్ణ, కులనిర్మూలన పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కె.కృష్ణ, ఎంసీపీయు జిల్లా కార్యదర్శి రెడ్ బాష, రైతు సంఘం నాయకులు గోపాలరావు, కామినేని రామారావు, భారత బచావో జిల్లా అధ్యక్షుడు వి.కోటనాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రయోగ పరీక్షల్లో నూతన మార్పులు

● ఆర్ఐవో జీకే జుబేర్



వర్కుషాపులో మాట్లాడుతున్న ఇంటర్ బోర్డు ఆర్ఐవో జుబేర్

గుంటూరు(విద్య), ఫిబ్రవరి 3: ఈ ఏడాది జరిగే ఇంటర్ ప్రయోగపరీక్షల్లో బోర్డు ప్రవేశపెట్టిన నూతన మార్పులపై ఇన్విజిలేటర్లకు అవగాహన ఉండాలని ఆర్ఐవో జీకే జుబేర్ పేర్కొన్నారు. శనివారం ఏసీ కళాశాల ఆడిటోరియంలో ఇంటర్ ప్రయోగ పరీక్షలపై సైన్స్ అధ్యాపకులకు నిర్వహించిన వర్కుషాపులో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది ప్రయోగపరీక్షల్లో విద్యార్థులకు వచ్చిన మార్కులు ఆన్‌లైన్‌లోనే నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఈనెల 5వ తేదీ నుంచి 20వరకు వృత్తివిద్యాకోర్సుల విద్యార్థులకు, 11నుంచి 20వ తేదీ వరకు జనరల్ విద్యార్థులకు ప్రయోగ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఈసీ సభ్యులు జి.బాలమోహన్, బి.రవికుమార్, ఎల్.కోదండరామ్, ఎస్.రమేష్, సీహెచ్ ప్రకాశరావు పాల్గొన్నారు.

10లోగా పరీక్ష ఫీజు చెల్లించే అవకాశం..

ఇంటర్ పరీక్ష ఇంత వరకు చెల్లించని వారు ఈనెల 10లోగా చెల్లించే అవకాశం ఇంటర్ బోర్డు కల్పించినట్లు ఆర్ఐవో తెలిపారు. విద్యార్థులు తాము చదివిన కళాశాలలో సంప్రదించి ఫీజులు చెల్లించాలని సూచించారు.

అధికారుల తీరుతోనే పూజిత ఆత్మహత్య

● న్యాయం జరగాలంటూ రోడ్డెక్కిన ఉద్యోగులు



వేమూరులో పూజిత మృతికి నిరసనగా ర్యాలీ నిర్వహిస్తున్న ఉద్యోగ సంఘాల నేతలు, ఉద్యోగులు

వేమూరు, ఫిబ్రవరి 3: బాపట్ల జిల్లా వేమూరు మండలం చావలి గ్రామంలో ఆర్బీకేలో వీఏఏగా పనిచేస్తున్న బెల్లంకొండ పూజిత కేవలం ఉన్న తాధికారుల ఒత్తిళ్ళ వల్లనే ఆత్మహత్య చేసుకుందని సచివాలయ ఉద్యోగులు ఆరోపించారు. పూజితకు న్యాయం జరగాలంటూ సచివాలయాల ఉద్యోగులు, ఆర్బీకేల ఉద్యోగులు, ఏఈఓలు శనివారం సాయంత్రం వేమూరు లో నిరసనగా శాంతియుత ర్యాలీ నిర్వహించారు. కొవ్వొత్తులు, నల్లబ్యాడ్జీలు ధరించి ఉన్నతాధికారుల తీరు మార్చుకోవాలని, అధికార పార్టీ నాయకుల జులుం నశించాలంటూ నినాదాలు చేశారు. మండల వ్యవసాయశాఖ కార్యాలయం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఎరువుల అమ్మకం విషయంలో అధికార పార్టీ నాయకులు బెదిరింపులు, తీసుకున్న ఎరువులకు డబ్బులు చెల్లించకపోవడం వల్ల పూజిత మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడిందని పే ర్కొన్నారు. తమ విధుల్లో నాయకుల ప్రమేయం లే కుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పూజితకు న్యాయం జరగాలని ఆమె మృతికి కారకులైన అధికార పార్టీ రైతులు, అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని లేకుంటే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా వ్యవసాయ విస్తరణాధికారుల అధికారుల సంఘం నాయకులు సీహెచ్ సుధారతన్, ఎం.సురేష్, గోపియాదవ్, కె.శ్రీనివాస్, ఏ.మహేష్, సచివాలయ ఉద్యోగులు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జి.హరికృష్ణ, ఇతర సంఘాల నాయకులు, మండల పరిధిలోని ఉద్యోగులే కాకుండా ఇతర మండలాల పరిధిలోని ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జార్ఖండ్‌పై భారీ ఆధిక్యంతో ఉత్తరాఖండ్ గెలుపు



నందిని కశ్యప్ (96 పరుగులు) | రాఘ్వి బిస్ట్ (98 పరుగులు) | నీలం భరద్వాజ్ (5 వికెట్లు)

మంగళగిరి సిటీ, ఫిబ్రవరి 3: బీసీసీఐ అండర్-23 మహిళల వన్డే టోర్నీలో భాగంగా మంగళగిరి ఏసీఏ అంతర్జాతీయ క్రికెట్ మైదానంలో శనివారం జరిగిన మ్యాచ్‌లో జార్ఖండ్ జట్టుపై ఉత్తరాఖండ్ 109 పరుగులు తేడాతో ఘనవిజయం సాధించింది. తొలుత టాస్ గెలిచిన జార్ఖండ్ ఫీల్డింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన ఉత్తరాఖండ్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 267 పరుగులు చేసింది. ఈ జట్టులో రాఘ్వి బిస్ట్ 98 పరుగులు, నందిని కశ్యప్ 96 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన జార్ఖండ్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 158 పరుగులు మాత్రమే చేయగలిగింది. జార్ఖండ్ బ్యాటర్లు జయ 41, ఖుష్బు కుమారి 31 పరుగులు చేయగా, ఉత్తరాఖండ్ బౌలర్ నీలం భరద్వాజ్ 7 ఓవర్లలో 29 పరుగులిచ్చి 5 వికెట్లు సాధించింది. టోర్నీలో భాగంగా తదుపరి మ్యాచ్ ఈ నెల 5వ తేదీన ఉత్తరప్రదేశ్, విదర్భ జట్ల మధ్య మంగళగిరిలో జరుగనుంది.

యువత ప్రయత్నిస్తే సుసాధ్యమే..

● సినీ నటుడు కిరణ్ అబ్బవరం, భారత మాజీ క్రికెటర్ ఎమ్మెస్కే ప్రసాద్

● విజ్ఞాన్‌లో వైభవంగా ముగిసిన మహోత్సవ్



ప్రసంగిస్తున్న ఎంఎస్‌కే ప్రసాద్, వేదికపై సినీ నటుడు కిరణ్ అబ్బవరం


గుంటూరు(విద్య), ఫిబ్రవరి 3: యువత అంకితభావంతో కృషిచేస్తే సాధ్యం కానిది ఏదీ లేదని వక్తలు ఉద్ఘాటించారు. చేబ్రోలు మండలం వడ్లమూడిలో విజ్ఞాన్ విశ్వవిద్యాలయంలో రెండురోజులుగా జరుగుతున్న విజ్ఞాన్‌మహోత్సవ్ శనివారం అట్టహాసంగా ముగిసింది. ముఖ్య అతిథులుగా హాజరైన సినీ హీరో కిరణ్ అబ్బవరం, భారత మాజీ క్రికెటర్ ఎమ్మెస్కే ప్రసాద్ తదితరులు మాట్లాడారు. తొలుత కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ ఎప్పుడూ సానుకూల దృక్పథంతో ఆలోచించాలన్నారు. ఎమ్మెస్కే ప్రసాద్ మాట్లాడుతూ యువతకు జీవితంలో నిర్దిష్టమైన లక్ష్యం ఉండాలని, దాని సాధించేంతవరకు అవిశ్రాంతంగా కష్టపడాలని సూచించారు. సినీ కథారచయిత బుర్రా సాయిమాధవ్ ప్రసంగిస్తూ ప్రతి మనిషిలోనూ రైటర్, డైరక్టర్, యాక్టర్, డాక్టర్, పొలిటీషియన్, ఇంజినీర్ ఉంటారని... కాకపోతే మీలో ఎవరున్నారన్నది మీకే తెలియాలన్నారు..

విజ్ఞాన్ మహోత్సవ్ 2కే23 విజేతలు

జాతీయస్థాయి విజ్ఞాన్ మహోత్సవ్‌లో భాగంగా మొత్తం 75 ఈవెంట్లను నిర్వహించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెమెంటోలు, రూ.15లక్షల విలువైన నగదు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కోడి కత్తి శ్రీను కేసులో న్యాయం చేయాలి

గుంటూరు, ఫిబ్రవరి 3: కోడి కత్తి శ్రీను కేసులో బాధిత కుటుంబానికి న్యాయంచేయాలని దళిత, మైనార్టీ హక్కుల పరిరక్షణసమితి నాయకులు విజయవాడలోని రాజ్‌భవన్‌లో గవర్నర్ అబ్దుల్‌నజీర్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు గోళ్ళ అరుణ్‌కుమార్, ముస్లిం మైనార్టీ హక్కుల పరిరక్షణసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఫరూక్‌షిబ్లీ, అడ్వకేట్ పాలేటి ఉమామహేశ్వరరావు, జనసేన నాయకుడు పోతిన మహేష్ పలువురు నాయకులు గవర్నర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అరుణ్‌కుమార్ మాట్లాడుతూ గొడ్డలితో మాజీమంత్రి వివేకాను హత్య చేసినవారికి బెయిల్ వచ్చింది, దళిత డ్రైవర్ సుబ్రమణ్యంను హత్యచేసి డోర్ డెలివరీ చేసిన అనంత్‌బాబుకు బెయిల్ వచ్చింది.. కానీ చిన్నగాయం కేసులో జనపల్లి శ్రీనివాసరావుకు మాత్రం బెయిల్ రావటం లేదని అన్నారు. కోర్టుకు వచ్చి జగన్ ఎందుకు సాక్ష్యం చెప్పటంలేదని ప్రశ్నించారు. కోడి కత్తి శ్రీను కేసులో బాధితులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో సమత సైనిక్ దళ్ రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర, ఆర్పీఐ నాయకుడు డాక్టర్ సుభాని, బాలకోటయ్య తదితరులున్నారు.



గవర్నర్ నజీర్‌కు వినతిపత్రం అందజేస్తున్న పలు సంఘాల నాయకులు

వారం పాటు పలు ఎక్స్‌ప్రెస్‌ల రద్దు

● గోల్కొండ ఎక్స్‌ప్రెస్ కాజీపేట వరకే ప్రయాణం

గుంటూరు, ఫిబ్రవరి 3(ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్-మౌలాలి బైపాస్ లైన్ నాన్ ఇంటర్‌లాకింగ్ పనుల కారణంగా పలు రైళ్లను వారంపాటు రద్దు చేస్తు న్నట్లు దక్షిణమధ్య రైల్వే ప్రకటించింది. నెంబరు. గుంటూరు - సికింద్రాబాద్ - గుంటూరు ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ వయా వరంగల్‌ని, గుంటూరు-వికార బాద్-గుంటూరు పల్నాడు ఎక్స్‌ప్రెస్‌ని కూడా 5వ తేదీ నుంచి 11వ తేదీ వరకు రద్దుచేసింది. నడికుడి - మిర్యాలగూడ రైలుని ఈ నెల 4 నుంచి 10వ తేదీ వరకు, కాచీగూడ-మిర్యాలగూడ-నడికుడి రైలుని ఈ నెల 3 నుంచి 9వ తేదీ వరకు, మిర్యాలగూడ - కాచీగూడ రైలుని ఈ నెల 4 నుంచి 10వ తేదీ వరకు రద్దు చేసింది. కాచీగూడ- రేపల్లె రైలుని ఈ నెల 4 నుంచి 10వ తేదీ వరకు, రేపల్లె - సికింద్రాబాద్ రైలుని ఈ నెల 5 నుంచి 11వ తేదీ వరకు రద్దు చేశామని పేర్కొన్నది. సికింద్రాబాద్ - రేపల్లె రైలుని ఈ నెల 5 నుంచి 11వ తేదీ వరకు, రేపల్లె - సికింద్రాబాద్ రైలుని ఈ నెల 4 నుంచి 10వ తేదీ మధ్యన రద్దు చేసింది. గుంటూరు - సికింద్రాబాద్ - గుంటూరు గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌ని ఈ నెల 5నుంచి 11వ తేదీ మధ్యన కాజీపేట వరకే నడిపి వెనక్కు మళ్లించడం జరుగుతుందని తెలిపింది.

ఎమ్మెల్యేలను కాదు.. సీఎంను మార్చాలి

● కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి, ఫిబ్రవరి 3: ఎమ్మెల్యేలను మార్చటం కాదని, ముఖ్యమంత్రిని మార్చాలని ప్రజలు నిర్ణయించారని సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అక్రమ సంపాదన కోసం జగన్‌మోహనరెడ్డి ఎంత నీచానికైనా తెగబడతాడని అతని పనులే చెపుతున్నాయన్నారు. జగన్ జైల్లో ఉండి బ్రిటీషు పాలన పట్ల అవగాహన పెంచుకొని అదే విధానాన్ని రాష్ట్రంలో అవలంబిస్తున్నాడన్నారు. తల్లికి, చెల్లికి న్యాయంచేయని జగన్ రాష్ట్రానికి ఏం న్యాయం చేస్తాడని అయన ప్రశ్నించారు. జగన్‌తో పాటు అయన అనుచరులు రాష్ట్రాన్ని దోచుకోవటం కోసం పోటీ పడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి తన స్వార్థం కోసం రాష్ట్రాన్ని దోచుకుంటుంటే రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ నాయకులు అదే బాటలో దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. జగన్ ముఠాను ప్రజలు తిరస్కరించే సమయం ఆసన్నమైందన్నారు.

ఆదాయ పన్ను శాఖ అధికారుల తనిఖీలు

సత్తెనపల్లి, ఫిబ్రవరి 3: సత్తెనపల్లి మండలం అబ్బూరులో, సత్తెనపల్లి పట్టణంలో శనివారం ఆదాయ పన్ను శాఖ అధికారులు ఓ వ్యక్తికి సంబందించిన గృహంలో, వారి బంధువుల గృహాల్లో తనిఖీలు చేశారు. గుంటూరులోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో పీఆర్‌వోగా పనిచేస్తున్న గద్దె తులసీరామ్ ఆచూకీ కోసం వారు విచారణ చేశారు. వడ్డవల్లిలోని ఆయన గృహానికి వెళ్ళి వివరాలు సేకరించారు. ఆయన అందుబాటులో లేకపోవటంతో సోదరుడు రాఘవను అదుపులోకి తీసుకున్నారు. అయనను మండలంలోని అబ్బూరు గ్రామంలో ఉన్న తులసీరామ్ బంధువు ఇంటికి తీసుకు వెళ్ళారు. అక్కడ తులసీరామ్‌కు సంబంధించిన రెండు సెల్‌ఫోన్లు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్టు సమాచారం. స్థానిక పట్టణ పోలీసుస్టేషన్‌లో కూడా తులసీరామ్‌కు సంబంధించిన వివరాలను ఆదాయ పన్నుశాఖ అధికారులు సేకరించారు.

టీడీపీ కార్యకర్తకు చెందిన ఆటో దహనం

దాచేపల్లి, ఫిబ్రవరి3: టీడీపీ కార్యకర్త కు చెందిన ఆటో ఇంటిముందు నిలిపి వుంచగా తెల్లవారుజామున చూసేసరికి ఆటో దహనం కావడాన్ని గుర్తించారు. కేశానుపల్లి గ్రామానికి చెందిన షేక్ రఫీ ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నా డు. రోజువారి విధుల్లో భాగంగా ఆటోను రాత్రి 8 గంటల సమయంలో ఇంటి ముందు నిలిపాడు. తెల్లవారుజామున లేచి చూసేసరికి ఆటో పూర్తిగా మంట ల్లో కాలిపోయి వుండటాన్ని గుర్తించాడు. రఫీ టీడీపీ కార్యకర్తగా పనిచేస్తున్నాడు. ఈ ఘటప వ్యక్తిగత కారణమా, రాజకీయమా కోణంలో జరిగిందనేది నిర్ధారణ కాలేదు. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయలేదని బాధితుడు రఫీ పేర్కొన్నారు.

బెట్టింగ్‌లకు యువకుడు బలి

● అడవిలో ఉరివేసుకున్న డిగ్రీ విద్యార్థి



రామావత్తు బాలస్వామి నాయక్ (ఫైల్)

ఈపూరు, ఫిబ్రవరి 3: మండలంలోని యర్రగుంటతండాకు చెందిన రామావత్తు బాలస్వామి నాయక్(20) అడవిలో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. బాలస్వామి వినుకొండలోని ప్రైవేటు కళాశాలలో డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్నాడు. గతనెల 26వ తేదీన పొలంవెళ్ళిన బాలస్వామినాయక్ ఇంటికి వెళ్త న్నట్లు తండ్రి శ్రీరాములు నాయక్‌తో చెప్పి కన్పించకుండా పోయాడు. సాయంత్రం ఇంటికి రాకపోయేసరికి బంధువుల ఇళ్ళ వద్ద, కళాశాలలో, స్నేహితులను ఆరా తీయగా రాలేదని చెప్పారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేశారు. అడవిలో వెతుకుతుండగా బాలస్వామి మృతదేహం చెట్టుకు వేలాడుతూ కనిపించింది. మృతదేహాన్ని పోలీసులు పోస్టుమార్టం కోసం వినుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాలస్వామి ఆన్‌లైన్ బెట్టింగ్‌లు ఆడడం వలన అప్పులపాలైనట్లు బంధువులు తెలిపారు. బాలస్వామి కన్పించకుండాపోయిన తరువాత రెండు రోజులకు అప్పు చెల్లించాలని ఇంటికి కొందరు యువకులు వచ్చినట్లు తండ్రి తెలిపారు. మృతుని తల్లిదండ్రుల ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహమ్మద్ ఫిరోజ్ తెలిపారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.33 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	114, 122, 133
చికెన్ విత్ స్కిన్	214.00
చికెన్ స్కిన్ లెస్	224.00

పల్నాడు వార్తలు

మాచర్ల ◆ గురజాల ◆ సత్తెనపల్లి ◆ పెదకూరపాడు

నరసింగపాడు కొండపై రంగురాళ్ళ కోసం తవ్వకాలు



కొండపై దొరికిన రంగు రాళ్ళు

నకరికల్లు, ఫిబ్రవరి 3 : మండలంలోని నరసింగపాడు కొండ ప్రాంతంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు రంగు రాళ్ళను వెతుకుతున్నారు. గత నాలుగైదు రోజులుగా ఈ ప్రాంత ప్రజలతో పాటు సుదూర ప్రాంతాల నుంచి ఖరీదైన రాళ్ళ కోసం వెతుకులాడటం కన్పించింది. గతంలో త్రిపురాపురం కొండ వద్ద ఇలాగే ప్రజలు ఖరీదైన రాళ్ళు ఉన్నాయని ఆ ప్రాంతంలో వెతుకుతుండటంతో రెవెన్యూ, పోలీసు అధికారులు ఆ ప్రాంతానికి వెళ్ళి కౌన్సెలింగ్ ఇచ్చి పంపించి వేసిన విషయం తెలిసిందే. కాగా నరసింగపాడులోని కొండలున్న ప్రాంతంలో మరలా ఖరీదైన రాళ్ళ కోసం ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి రాళ్ళను ఏరుతున్నారు. ఏరుకున్న రాళ్ళను ఒక చోట గుట్టగా పోసి రంగు రాళ్ళను, విలువైన క్వార్జ్ రకానికి చెందిన రాళ్ళను తీసుకువెళ్ళి మార్కెట్‌లో ఎంత ధర పలుకుతుందో తెలుసుకొనే ప్రయత్నం చేస్తున్నారు. కొన్ని రాళ్ళను అద్దాల తయారీ పరిశ్రమలో, కొన్నింటిని క్వార్జ్, ఇతర రసాయన వస్తువుల తయారీలో వినియోగిస్తుండటం వల్ల వీటికి మంచి డిమాండ్ ఏర్పడిందని చెబుతున్నారు. ప్రభుత్వ అసైన్డ్ భూముల్లోనే ఇలాంటి తవ్వకాలు ఎక్కువగా జరుగుతున్నా అధికారులు ఎవరూ అటు వైపు దృష్టి సారించక పోవటం పలు విమర్శలకు తావు ఇవస్తుంది. ఇప్పటికైనా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

రంగురాళ్ళ కోసమని వెళితే చట్టపరమైన చర్యలు : ఎస్ఐ

ప్రభుత్వ స్థలాల్లో, కొండ ప్రాంతాల్లో రంగురాళ్ళ కోసమని ఎవరైనా తవ్వకాలు జరిపితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ పీ.రాంబాబు హెచ్చరికలు జారీ చేశారు. ఆయన శనివారం మాట్లాడుతూ నరసింగపాడు కొండ ప్రాంతంలో రంగు రాళ్ళ కోసమని తవ్వకాలు జరుపుతున్నట్టు తమకు సమాచారం అందటంతో తమ సిబ్బందిని ఆ ప్రాంతానికి పంపించామని, అప్పటికే అక్కడ ఉన్న ప్రజలు వెళ్ళి పోయారన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై బైండోవర్ కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ తెలిపారు.



భవిష్యత్తుకు గ్యారంటీ కార్డులను అందజేస్తున్న యరపతినేని శ్రీనివాసరావు తదితరులు

జానపాడులో బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారంటీ

పిడుగురాళ్ళ, ఫిబ్రవరి 3: టీడీపీ అధికారంలో వున్నప్పుడే గ్రామాలలో అభివృద్ధి జరిగిందే తప్ప వైసీపీ పాలనలో స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసి ప్రజాప్రతినిధులను భిక్షమెత్తుకునేలా చేసిన జగన్‌ను రేపటి ఎన్నికలలో గ్రామస్థాయి నుండే పదవులున్న ప్రతి ప్రజాప్రతినిధి ఓడించేందుకు సిద్ధంగా వున్నారని మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. శనివారం రాత్రి జానపాడు గ్రామంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం 4వ రోజు జరిగింది. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, మహిళలు, బీసీ, కాపు సంఘ నేతలు యరపతినేనికి ఘనంగా స్వాగతం పలికారు. యరపతినేని మాట్లాడుతూ జానపాడు గ్రామంలో టీడీపీ హయాంలోనే ఎన్నో వీధుల్లో సిమెంట్ రోడ్లు వేశామని గుర్తుచేశారు. వైసీపీ హయాంలో కొందరు నేతలు అధికార దాహంతో అక్రమాలకు పాల్పడ్డారన్నారు. ఎన్నికల ముందు మద్యనిషేధం చేసి ఓటు అడుగుతానని చెప్పిన జగన్ నేడు ఊరూరా బెల్టుషాపులను ఏర్పాటు చేసి నాసిరకం మద్యాన్ని పంపిణీ చేస్తూ ఎందరో మృతి చెందడానికి, మంచాన పడేందుకు కారణమైన వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు ఛీ కొడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి రామ్మూర్తి, ముప్పాళ్ల సాంబయ్య, వున్నం సురేష్, బండ్ల వెంకటేష్, యేలూరి ఢిల్లీ, కామిశెట్టి రమేష్, యర్నాన రామకృష్ణ, పసుపులేటి నరసింహారావు, ముప్పాళ్ల రమేష్, మక్కెన నాగరాజు, ముంద్ర నరసింహారావు, చింతపల్లి తిరుమలరావు, మౌలాలి, రఫీ, నాగలక్ష్మయ్య, సాంబశివరావు, పేరయ్య, వెంకటరావు, తదితరులున్నారు.

పది విద్యార్థులకు ప్రతి నిమిషం కీలకమే

● ప్రభుత్వ పరీక్షల సంచాలకులు దేవానందరెడ్డి

పిడుగురాళ్ళ, ఫిబ్రవరి 3 : పదవ తరగతి విద్యార్థులకు ప్రతి నిమిషం కీలక సమయమని ఏపీ ప్రభుత్వ పరీక్షల సంచాలకులు డి.దేవానందరెడ్డి తెలిపారు. శనివారం పిడుగురాళ్లలో 1984-85 పూర్వపు విద్యార్థుల ఆధ్వర్యంలో స్ఫూర్తి పేరుతో 10వ తరగతి విద్యార్థులకు పలు పాఠ్యాంశాలపై అవగాహన, శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పరీక్షల సంచాలకులు దేవానందరెడ్డి ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ ప్రస్తుతం కార్పొరేట్ విద్యాసంస్థలన్నీ ర్యాంకుల కోసమే విద్యార్థులను విశ్రాంతి అనేది లేకుండా బట్టీ చదువులు నేర్పిస్తున్నారన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు మానసిక ఉల్లాసం వుండేలా రోజులో కొంతసమయం కేటాయించటం ముఖ్యమని దేవానందరెడ్డి తెలిపారు. సత్తెనపల్లి డివిజన్ ఉప విద్యాశాఖాధికారి వెంకటేశ్వరరావు, స్కాలర్స్ సంస్థ అధినేత డాక్టర్ జి.శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయు డు ఎల్వి రామిరెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు బిజెకె మాస్టార్ తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొని పాఠ్యాంశాలపై విద్యార్థులకు ఒకరోజు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ళ, రాజుపాలెం, మాచవరం మండలాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏపీ ప్రభుత్వ పరీక్షల సంచాలకుడు దేవానందరెడ్డి తదితరులు

మాచర్ల-కర్నూలు ఆర్టీసీ సర్వీసు పునరుద్ధరించాలి

మాచర్ల, ఫిబ్రవరి 3 : మాచర్ల-కర్నూలుకు ఆర్టీసీ బస్సు సర్వీసు నిలిపివేయడం సరైంది కాదని, వెంటనే పునరుద్ధరించాలని ప్రయాణికులు కోరుతున్నారు. రెండు దశాబ్దాల నడుస్తున్న ఈ బస్సు సర్వీసు వలన రాయలసీమ ప్రాంతానికి వెళ్లే ఈ ప్రాంత వాసులకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. నష్టం వస్తోందనే సాకుతో సర్వీసు నిలిపివేయడం సమంజసం కాదన్నారు. ఈ సర్వీసు ద్వారా మాచర్ల, గురజాల నియోజకవర్గ ప్రజలు కర్నూలు వరకు చేరుకొని అక్కడి నుంచి కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరు, బళ్లారి వంటి ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు సౌలభ్యంగా ఉంటుందన్నారు. ఈ సర్వీసు నిలిచిపోతే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని, అధికారులు ఈవిషయాన్ని దృష్టిలో ఉంచుకొని బస్సు సౌకర్యాన్ని తిరిగి పునరుద్ధరించాలని కోరుతున్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం



ఆర్థికసాయం అందిస్తున్న టీడీపీ నేతలు

విజయపురిసౌత్, ఫిబ్రవరి 3 : మాచర్ల మండలం చింతలతండా గ్రామానికి చెందిన రమావత్ బుజ్జిబాయి శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి ఆదేశాల మేరకు శనివారం టీడీపీ నేతలు చింతలతండాకు చెందిన మృతురాలి కుటుంబానికి రూ.10 వేల ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కుర్రి శివారెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు వజ్రం నాయక్, రెడ్యానాయక్, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ గుండాల శ్రీనివాస్ యాదవ్, వెల్దుర్తి మండల అధ్యక్షుడు పులుసు శివారెడ్డి, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు పెన్నంశెట్టి కృష్ణ, రమావత్ స్వామినాయక్, రాజ్‌కుమార్, అప్పలరాజు, ఏరుపల్లి వెంకటేశ్వర్లు, పోచపల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మారెడ్డిని గెలిపించుకుందాం : జనసేన

కారంపూడి, ఫిబ్రవరి 3: రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డిని గెలిపించుకుందామని జనసేన నేతలు తీర్మానించారు. కారంపూడిలో శనివారం జనసేన నేతలు మండలస్థాయి సమావేశం నిర్వహించారు. బ్రహ్మారెడ్డి గెలుపునకు మనమంతా కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త బూసా రామాంజినేయులు, జిల్లా అధికార ప్రతినిధి పులి హరి, నియోజకవర్గ అధికార ప్రతినిధి నక్షత్రపు ప్రసాద్, మండల అధ్యక్షుడు కృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు.

జయహో బీసీ విజయవంతం

● సమావేశానికి పలు గ్రామాల బీసీ నాయకులు హాజరు

పిడుగురాళ్ల, దాచేపల్లి, ఫిబ్రవరి 3 : దాచేపల్లిలో టీడీపీ సీనియర్ నేత యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జయహో బీసీ కార్యక్రమం విజయవంతమైంది. పలు గ్రామాల నుంచి బీసీ సామాజికనేతలు పలువురు హాజరయ్యారు. బీసీలు ఆత్మగౌరవంగా బతకాలంటే టీడీపీతోనే సాధ్యమవుతుందని టీడీపీ జాతీయ క్రమశిక్షణా కమిటీ సభ్యుడు గుంటుపల్లి నాగేశ్వరరావు, జయహో బీసీ పరిశీలకుడు వసంత సత్యనారాయణ తెలిపారు. రాష్ట్రంలో 142 కులాలకు వృత్తి విద్యను జగన్ దూరం చేశారని, టీడీపీ హయాంలో ఆదరణ పథకం బీసీలకు ఎంతో మేలు చేసిందన్నారు. పేరుకు చెప్పుకునేందుకు 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసినా కూర్చునేందుకు కుర్చీ కూడా లేని కార్పొరేషన్లే అధికంగా ఉన్నాయన్నారు. దాచేపల్లిలో గురుకుల పాఠశాల టీడీపీ హయాంలో మంజూరైనా వైసీపీ అధికారంలోకి వచ్చాక నాలుగేళ్లలో కూడా అడుగు ముందుకు వేయించలేదన్నారు. రాబోయే ఎన్నికలలో టీడీపీ వెన్నంటి ఉండేందుకు బడుగు, బలహీనవర్గాలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి దాచేపల్లి, గురజాల, మాచవరం మండలాలకు చెందిన పలువురు నేతలు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అన్నివేళలా అండగా వుంటా : యరపతినేని

దాచేపల్లి, ఫిబ్రవరి 3: టీడీపీ కార్యకర్తలకు అన్నివేళలా అండగా



కార్యక్రమంలో మాట్లాడుతున్న యరపతినేని శ్రీనివాసరావు, హాజరైన పార్టీ నాయకులు, కార్యకర్తలు

వుంటానని గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. శనివారం దాచేపల్లి నగర పంచాయతీ నారాయణపురంలో నివాసముంటున్న పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ షరీఫ్, సయ్యద్ జానీ బాషా, వడ్డెర కార్మిక నాయకుడు కొండలును వారి గృహాలకు వెళ్లి పరామర్శించారు. అనంతరం యరపతినేని వారి ఆరోగ్య సమస్యలపై ఆరా తీసి వారికి అవసరమైన సహాయం చేశారు. వడ్డెర కార్మిక నాయకుడికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయా కార్యక్రమాలలో గుంటుపల్లి నాగేశ్వరరావు, తంగెళ్ల శ్రీనివాసరావు, బెల్లంకొండ భద్రి, నర్రా పుల్లయ్య, వేముల కృష్ణ, రుద్రాల అచ్చారావు, భాస్కరరావు, కూరాకుల నాగేశ్వరరావు, నెల్లూరి రామకోటయ్య, వేముల వినోద్‌రెడ్డి, చింతపల్లి హసన్ అహ్మద్, సత్యం తదితరులున్నారు.

భక్తిశ్రద్ధలతో తేరు ఊరేగింపు

రెంటచింతల, ఫిబ్రవరి 3 : కానుకమాత 174 తిరునాళ్ల మహోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం ఉదయం వరకు పురవీధుల్లో తేరు ప్రదర్శన నిర్వహిస్తూనే ఉన్నారు. కానుకమాత స్వరూపాన్ని తేరులో ఏర్పాటు చేశారు. విద్యుత్ దీపాల అలంకరణతో ఏర్పాటు చేసిన తేరును లాగడానికి భక్తులు పోటీపడ్డారు. ఓ వైపు భక్తిగీలాపన, మరో వైపు కనకతప్పెట్లతో యువత చిందులు వేస్తూ పెద్ద ఎత్తున బాణ సంచా కాల్పుల మోతతో గ్రామం దద్దరిల్లింది. ఈ సందర్భంగా విచారణా గురువులు వైఎల్ మర్రెడ్డి భక్తులనుద్దేశించి మాట్లాడుతూ కానుకమాత కరుణ కటాక్షాలు దండిగా భక్తులపై ఉండాలని ఆశీర్వదించారు. ఎస్ఐ నారాయణరెడ్డి నేతృత్వంలో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

శివాజీరెడ్డికి బ్రహ్మారెడ్డి నివాళి

మాచర్ల, ఫిబ్రవరి 3 : పట్టణానికి చెందిన రిటైర్డ్ ప్రిన్సిపాల్ కోలా శివాజీరెడ్డి పెద్దకర్మను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి హాజరై శివాజీరెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.



శివాజీరెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బ్రహ్మారెడ్డి

రక్తదాన శిబిరం

విజయపురిసౌత్, ఫిబ్రవరి 3 : విజయపురిసౌత్‌కు చెందిన గుంటి ప్రతాప్ గతేడాది మే 9వ తేదీన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అతని జయంతిని పురస్కరించుకొని స్నేహితులు 40 మంది శనివారం స్థానికంగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో రాహుల్, రేవంత్, నాగయ్య, కానిస్టేబుల్ విజయ్, సందేశ్, రాజు, సాయి, రంగా, ఓంకార్, లారెన్స్ దీపక్, రాజేష్, నిఖిల్ పాల్గొన్నారు.

శ్రీచక్ర సిమెంట్‌కు సర్టిఫికెట్ ఆఫ్ అప్రియేషన్

కారంపూడి, ఫిబ్రవరి 3: భారతీయ ప్రామాణాల సంస్థ (బీఐఎస్) 77వ వార్షికోత్సవం సందర్భంగా మండల పరిధిలోని శ్రీచక్ర సిమెంట్‌కు సర్టిఫికెట్ ఆఫ్ అప్రియేషన్ అందించిందని మేనేజింగ్ డైరెక్టర్ విజయ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీరాం తెలిపారు. సిమెంట్ తయారీలో మూడేళ్లుగా అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నందుకు సర్టిఫికెట్ ఆఫ్ అప్రియేషన్ లభించిందన్నారు. ఖాతాదారులకు, వినియోగదారులకు, డీలర్లకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

సంక్షేమ పథకాల అమలు ఘనత సీఎందే : పీఆర్కే

కారంపూడి, ఫిబ్రవరి 3 : పెద్ద మొత్తంలో సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ప్రభుత్వ విప్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. కారంపూడిలో శనివారం నిర్వహించిన నాలుగో విడత వైఎస్ఆర్ ఆసరా ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 945 స్వయం సహాయక సంఘాల్లోని 9459 మంది సభ్యులకు రూ.6,94,00,000 విలువైన చెక్కులను అందించారు. అనంతరం నరమాలపాడుకు చెందిన 18 మందికి 25.57 ఎకరాలకు డీకే పట్టాలను పంపిణీ చేశారు. ముందుగా నూతన ఎంపీపీగా బొమ్మిన సావిత్రి అల్లయ్యచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ షేక్ షఫి, సర్పంచ్ ప్రమీలా తేజానాయక్, డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ బాలునాయక్, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఇన్‌చార్జి తహసీల్దార్ కీర్తి సుధాస్రవంతి, పంగులూరి చిన వెంకటనరసయ్య, కొమ్మిరెడ్డి గురవారెడ్డి, మేకపోతు వెంకటరమణ, యూత్ కన్వీనర్ చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు అంతరగడ్డ యేసోబు, వక్ఫ్‌బోర్డు జిల్లా ఛైర్మన్ షేక్ అక్బర్ పాల్గొన్నారు.



చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే పీఆర్కే

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

గురజాలటౌన్, జనవరి 3: మండలంలోని గురజాల, దైద, పులిపాడు సబ్‌స్టేషన్ల పరిధిలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిస్తున్నట్లు ఏఈ మస్తాన్‌వలి తెలిపారు. నేషనల్ హైవే రోడ్డు పనులు జరుగుతుండడంతో 33కేవీ లైన్ మరమ్మతుల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

విరిగిపడిన విద్యుత్ స్తంభాలు

● పొలాలకు అందని బోరు నీరు

రెంటచింతల,ఫిబ్రవరి 3: ఎన్‌హెచ్ 167 ఏడి జాతీయ రహదారి పక్కనున్న విద్యుత్ స్తంభాలను లారీ ట్యాంకర్ ఢీకొనడంతో 11 కేవీ విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో పంట పొలాలకు బోర్ల ద్వారా నీటి సౌకర్యం లేకుండా పోయిందని అన్నదాత ఇన్నారెడ్డి వాపోయారు. రెంటచింతల తిరునాళ్ల సందర్భంగా ట్రాఫిక్ రద్దీని తగ్గించే నిమిత్తం భారీ వాహనాలను ఆ రహదారికి మళ్లించారు. లారీ ట్యాంకర్ ఒక విద్యుత్ స్తంభాన్ని ఢీకొనడంతో వరుసగా ఏడు స్తంభాలు పడిపోయాయి. ఆ సమయంలో విద్యుత్ సరఫరా లేకపోవడంతో ఎటువంటి ప్రమాదం జరగలేదు. ఏపీ ట్రాన్స్‌కో ఏఈ మస్తాన్‌వలి మాట్లాడుతూ రెండు రోజుల్లో నూతన స్తంభాలు వేసి సరఫరాను పునరుద్ధరిస్తామన్నారు. ఈ విషయాన్ని జాతీయ రహదారుల అధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు.

సచివాలయం వద్ద కాలనీ వాసులు ఆందోళన

దుర్గి, ఫిబ్రవరి 3: దుర్గి ఎస్సీ కాలనీలో నాలుగు రోజులుగా నీరు రాకపోవడంతో కాలనీ వాసులు స్థానిక సచివాలయం వద్ద ఆందోళన జరిపారు. కాలనీకి నీటిని విడుదల చేసే వ్యక్తికి చెప్తున్నప్పటికీ స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామమంతా నీరొస్తున్నా తమ కాలనీకి ఎందుకు అందించడం లేదని మండిపడ్డారు. సర్పంచ్ రాయపాటి మాణిక్యం జోక్యం చేసుకొని నీరు వచ్చేలా చూస్తానని హామీనివ్వడంతో వెనుదిరిగారు.

రెంటచింతల ఎంపీపీగా సంపూర్ణమ్మ

రెంటచింతల, ఫిబ్రవరి 3 : రెంటచింతల మండల పరిషత్ అధ్యక్షురాలిగా ఉప ఎంపీపీగా వ్యవహరిస్తున్న పాముల సంపూర్ణమ్మ పేరును ఖరారు చేస్తూ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ పీఆర్కే శనివారం రాత్రి నిర్ణయించారు. పార్టీ నేతలతో సంప్రదింపుల అనంతరం పీఆర్కే తుది నిర్ణయం తీసుకున్నారు. 2021 నుంచి దాసరి చౌడేశ్వరీ ఎంపీపీగా వ్యవహరిస్తున్నారు. బీసీ వర్గానికి చెందిన తనను అందలమెక్కించిన ఎమ్మెల్యే పీఆర్కేకు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు ఆసరా చెక్కులు పంపిణీ

రెంటచింతల, ఫిబ్రవరి 3 : నాల్గవ విడత ఆసరా చెక్కులను ఆదివారం సెయింట్ జోసఫ్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే పీఆర్కే చేతుల మీదుగా పంపిణీ చేయనున్నట్లు వైసీపీ మండల కన్వీనర్ గొట్టం చిన బ్రహ్మారెడ్డి చెప్పారు.

పానీ పూరి బండిపైకి దూసుకెళ్లిన కారు

రెంటచింతల, ఫిబ్రవరి 3 : తిరునాళ్ల సందర్భంగా బతకడానికి వచ్చిన పానీ పూరిపై బండిపై ఓ కారు దూసుకెళ్లిన సంఘటన రెంటచింతలలోని పోలీసు స్టేషన్ రోడ్డులో శనివారం సంభవించింది. రాజస్థాన్ రాష్ట్రంలోని జాలోర్‌కు చెందిన అజయ్‌కుమార్ దాచేపల్లికి వచ్చి పానీపూరి బండి పెట్టుకుని వ్యాపారం చేస్తున్నారు. తిరునాళ్ల సందర్భంగా రెంటచింతలకు వచ్చి స్టేషన్‌రోడ్డులో పానీ పూరీ విక్రయిస్తున్నాడు. శనివారం ఉదయం వేగంగా వచ్చిన కారు బండి మీదకు దూసుకెళ్లి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో రాధిక అలియాస్ ఫ్రాన్సీ, కృతజ్ఞ అనే వారితో పాటు తమ్ముడైన ప్రిన్స్‌కు గాయాలయ్యాయి. స్థానికంగా చికిత్స చేస్తున్నారు.

అక్రమ మద్యం బాటిళ్లు స్వాధీనం

మాచర్ల, ఫిబ్రవరి 3 : మండలంలోని కొత్తపల్లిలో శనివారం సెబ్ అధికారులు దాడులు నిర్వహించారు. పోలేరమ్మ గుడి వద్ద మిర్యాల వెంకటేశ్వర్లు 20 అక్రమ మద్యం బాటిళ్లు కలిగి ఉండడాన్ని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. మద్యం బాటిళ్లను స్వాధీనంచేసుకున్నారు.

విజయశ్రీ సేవలు ఆదర్శనీయం

అమరావతి, ఫిబ్రవరి 3 : తహసీల్దార్ జె.విజయశ్రీ ప్రజలకు అందించిన సేవలు ఆదర్శనీయమని ఎన్నికల నమోదు అధికారి, డిప్యూటీ కలెక్టర్ నాగజ్యోతి అన్నారు. 19 నెలలుగా అమరావతి తహసీల్దార్‌గా బాధ్యతలు నిర్వహించిన విజయశ్రీ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నెల్లూరు జిల్లాకు బదిలీ అయ్యారు. రెవెన్యూ శాఖ తరుపున నిర్వహించిన వీడ్కోలు సభకు ఈఆర్ఓ ముఖ్యఅతిధిగా పాల్గొని విజయశ్రీని అభినందించారు. కార్యక్రమంలో సీఐ బ్రహ్మం, హౌసింగ్ ఏఈ శ్రీనివాసరావు, డీటీ సునీత, ఆర్ఐ రాజశేఖర్, వీఆర్ఓలు, వీఆర్ఏలు, సర్వే సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్లు, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది తహసీల్దార్‌ను ఘనంగా సన్మానించారు.



విజయశ్రీని సన్మానిస్తున్న ఈఆర్ఓ నాగజ్యోతి తదితరులు

ఎస్టీ కాలనీ వాసులకు టార్పాలిన్ పట్టల పంపిణీ

ముప్పాళ్ళ, ఫిబ్రవరి 3 : మండలంలోని గోళ్ళపాడు ఎస్టీ కాలనీ వాసులకు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో 20 కుటుంబాల వారికి టార్పాలిన్ పట్టలను శనివారం ఆ సంస్థ ఏరియా కో-ఆర్డినేటర్ మేడే వెంకటరమణ పంపిణీ చేశారు. సత్తెనపల్లి ఎస్టీ కాలనీలో కూడా 14 మందికి పట్టలను అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోళ్ళపాడు మాజీ సర్పంచ్ ఒబ్బాని కుమారి, అగ్రికల్చర్ అసిస్టెంట్ డేవిడ్, శ్రీలక్ష్మీ తదితరులున్నారు

తహసీల్దార్ రమణయ్య హత్య అమానుషం

అమరావతి, ఫిబ్రవరి 3 : విశాఖపట్నం తహసీల్దార్ రమణయ్యను హత్య చేయడం అమానుషమని ఏపీ వీఆర్వో అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు నూరెపల్లి రాజశేఖర్ అన్నారు. ఆయన శనివారం విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ రమణయ్య హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రమణయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, భూసమస్యలు ఉన్న మండలాలలో రెవెన్యూ అధికారులకు భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

మహిళపై దాడి : తలకు తీవ్రగాయం

ముప్పాళ్ళ ఫిబ్రవరి 3 : స్వల్ప వివాదంలో మహిళపై ఇనుపరాడ్డు తీసుకుని దాడి చేసిన సంఘటన చాగంటివారిపాలెంలో శనివారం ఉదయం జరిగింది. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం అన్నపురెడ్డి రామలింగారెడ్డి దంతాలు తోముకుంటూ తమ ఇంటి పక్కన మురుగుకాల్వలో ఉమ్మాడు. ఖాళీ స్థలమే అయినా ఎందుకు ఉమ్మాలని మేకల అంజిరెడ్డి అతనితో గొడవపడుతుండగా రామలింగారెడ్డి భార్య నాగలక్ష్మి వెళ్ళి ఖాళీ స్థలమేగా ఏమవుతుంది అంటూ ప్రశ్నించడంతో అంజిరెడ్డి ఇనుపరాడ్డు తీసుకుని నాగలక్ష్మి తలపై మోదడంతో తీవ్రగాయమైంది. కుటుంబ సభ్యులు సత్తెనపల్లి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ హజరతయ్య తెలిపారు.

ద్విచక్ర వాహనాలకు వేలం

నకరికల్లు, ఫిబ్రవరి 3 : నకరికల్లు పోలీసు స్టేషన్‌లో ఐదు ద్విచక్ర వాహనాలకు వేలం పాట నిర్వహించగా రూ.81,200 వచ్చినట్లు సత్తెనపల్లి డీఎస్పీ బీ.ఆదినారాయణ తెలిపారు. అక్రమంగా వివిధ కేసుల్లో దొరికిన వాహనాలను ఎక్సైజ్ పోలీసులు సీజ్ చేశారు. ఆ వాహనాలకు శనివారం నకరికల్లు పోలీసు స్టేషన్‌లో వేలం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ పీ.రాంబాబు, ఏఎస్ఐలు బీ ప్రసాదరావు, పీ.వెంకటేశ్వర్లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సంపద సృష్టికర్త చంద్రబాబు

● నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ

రాజుపాలెం, ఫిబ్రవరి 3 : సంపద సృష్టించి రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలంటే రానున్న ఎన్నికలలో తెలుగుదేశం, జనసేన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడంతోనే సాధ్యమవుతుందని సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ తెలిపారు. శనివారం రాత్రి మొక్కపాడు గ్రామంలో ఎన్నికల శంఖారావంలో ఆయన మాట్లాడుతూ సంపదను సృష్టించి అభివృద్ధి చేయడం చంద్రబాబు వంతైతే... ఆ సంపదను దోచుకోవడం దాచుకోవడం ముఖ్యమంత్రి జగన్ నైజమన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత వ్యవస్థలన్నీ నిర్వీర్యమైపోయాయని తెలిపారు. ప్రజాస్వామ్యబద్ధంగా పరిపాలించాల్సిన ప్రభుత్వాలు కక్ష సాధింపు ధోరణితో పరిపాలన సాగిస్తే రాష్ట్రం ఈ విధంగానే నష్టపోతుందన్నారు. మొదట ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కన్నా లక్ష్మీనారాయణను గ్రామ సర్పంచ్ పద్మ శ్రీనివాసరావు దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పల్లపాటి పెద్దిరాజు, అధికార ప్రతినిధి పూజల వెంకట కోటయ్య, గుత్తా వెంకటరావు, నర్రా బాబురావు, అంచుల నరసింహారావు, చినబోయిన రాఘవరావు, వాసా వెంకటేశ్వర్లు, అప్పారావు, నర్రా మల్లయ్య, మీరయ్య, షేక్ అల్లాభక్షు, చొక్కా శ్రీను, నలబోతుల శ్రీను, నర్రా ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



భవిష్యత్తుకు గ్యారంటీ కార్డులు అందజేస్తున్న కన్నా లక్ష్మీనారాయణ తదితరులు

భవిష్యత్ తెలుగుదేశం పార్టీదే : కన్నా

సత్తెనపల్లి, ఫిబ్రవరి 3 : భవిష్యత్ తెలుగుదేశం పార్టీదేనని టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. 1వ వార్డులో వైసీపీకి చెందిన కారసాని మల్లికార్జునరావు, 31వ వార్డుకు చెందిన బిట్రగుంట లోకేష్‌లు శనివారం సాయంత్రం పట్టణంలోని కన్నా కార్యాలయంలో వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. వారికి కన్నా లక్ష్మీనారాయణ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావటం ఖాయమన్నారు. టీడీపీ నేతలు ఎలినేడి రామస్వామి, ఆతుకూరి నాగేశ్వరరావు, జానకి రామారావు, వెంకటరావు, గుంటూరు ఆశీర్వాదం ఉన్నారు.

నియోజకవర్గంలో పెరిగిన అవినీతి : దివ్వెల

సత్తెనపల్లి, ఫిబ్రవరి 3 : నియోజకవర్గంలో మంత్రి అంబటి రాంబాబు నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధి చెందకపోగా అవినీతి బాగా జరిగిందని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి, న్యాయవాది దివ్వెల శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సత్తెనపల్లి నియోజక వర్గంలో లాటరీ టిక్కెట్లు అమ్మించిన కేసులో మంత్రి అంబటి ముద్దాయి అన్నారు. గౌరవ న్యాయ స్థానంలో ఉన్న ఆస్థిని స్వయంగా ఆయన కొనుగోలు చేసి ఒక సివిల్ కేసులో ప్రతివాది అయ్యారన్నారు. మంత్రి అయిన దగ్గర నుంచి నియోజకవర్గంలో విచ్చలవిడిగా ఆస్తులు కూడగట్టుకున్నారు తప్పా అభివృద్ధి చేయలేదన్నారు. మంత్రి నియోజకవర్గంలో అడుగు పెట్టినప్పుడు ఒక్క సెంటు భూమి లేదని, ఇప్పుడు అవినీతి సొమ్ముతో ఎకరాలకు ఎకరాలు భూమిని, భవనాలను సంపాదించాడన్నారు. సత్తెనపల్లి నియోజకవర్గంలోని ప్రజలు మంత్రి అంబటి రాంబాబుకు గుణపాఠం చెప్పటం ఖాయమన్నారు.

అన్ని వర్గాలను మోసం చేసిన సీఎం జగన్

● టీడీపీ ఎస్సీ సెల్ నేతలు

సత్తెనపల్లి, ఫిబ్రవరి 3 : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని టీడీపీ ఎస్సీ సెల్ నేతలు అన్నారు. పట్టణంలోని రఘురామ్‌నగర్‌లో గల టీడీపీ ప్రజా వేదికలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చాక ప్రత్యేక హోదా గురించి మాట్లాడటం మరచిపోయారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయటంలో విఫలమయ్యారన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్ళించారన్నారు. కల్తీ మద్యం అమ్మకాలతో రాష్ట్రాన్ని మద్యాంధ్రప్రదేశ్‌గా మార్చారన్నారు. గంజాయి ఉత్పత్తిలో రాష్ట్రం నెంబరు -1 ఉందన్నారు. ఉపాధి కోసం యువత ఇతర రాష్ట్రాలకు వలస వెళ్తున్నారన్నారు. సమావేశంలో బందారు నాగరాజు, బలిజేపల్లి సురేష్ కుమార్, గుంటూరు ఆశీర్వాదం, బొజ్జా కాంతారావు, వెలిశన వెంకటరావు, బుల్లా నాగరాజు, గోలమాల ప్రభుదాసు, చంటి, జంగాల శ్రీనివాస్, చింతపల్లి అజయ్ తదితరులు ఉన్నారు.

వేదాన్ష్‌కు ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్‌లో చోటు



సర్టిఫికెట్లు, మెడల్స్‌తో వేదాన్ష్

సత్తెనపల్లి, ఫిబ్రవరి 3 : పట్టణానికి చెందిన దేశు అవినాష్, వైష్ణవిల కుమారుడు వేదాన్ష్ అసాధారణ ప్రతిభతో ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్నాడు. రెండు సంవత్సరాల రెండు నెలలు వయసు కలిగిన వేదాన్ష్ ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్నాడని ఆయన తాత దేశు శేఖర్ శనివారం విలేకరులకు తెలిపారు. వేదాన్ష్ ఐబీఆర్ అచ్చీవర్స్ కార్యక్రమంలో భాగంగా 20 జంతువులు, 12 పండ్లు, 15 శరీర అవయవాలు, 12 మంచి అల వాట్లు, 27 మంది స్వాతంత్ర్య సమరయోధుల పేర్లు, 30 నివాస గృహాల విని యోగ వస్తువులు, ఆంగ్ల అక్షర మాలిక, 25 రకాల చర్యలను నిర్దేశిత సమయం లో పూర్తి చేసి ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్నాడని ఆయన తెలిపారు. ఇటీవల ఆ చిన్నారి సర్టిఫికెట్స్‌ను కూడా పొందాడని ఆయన చెప్పారు. ఆ చిన్నారి ప్రతిభను పట్టణానికి చెందిన పలువురు మెచ్చుకొని అభినందించారు.

అంబటి రాంబాబు ఓటమి ఖాయం

● సీనియర్ న్యాయవాది, వైసీపీ నేత మర్రి సుబ్బారెడ్డి

సత్తెనపల్లి, ఫిబ్రవరి 3 : సత్తెనపల్లిలో అంబటి రాంబాబు పోటీ చేస్తే ఓడిపోవటం ఖాయమని సీనియర్ న్యాయవాది, వైసీపీ నేత మర్రి సుబ్బారెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంత్రి అంబటికి అభివృద్ధి కంటే ఇతర వ్యవహారాలపైనే ఎక్కువ మక్కువ అన్నారు. పదవులను అమ్ముకోవటంలో అంబటి దిట్ట అన్నారు. ఆయన నోటి దూలతో నియోజకవర్గంలోని వైసీపీ కార్యకర్తలను పార్టీకి దూరం చేశారని పేర్కొన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయకపోగా పార్టీ కోసం పని చేసిన వారిని నోటికి వచ్చినట్టు వ్యంగ్యంగా మాట్లాడారన్నారు. పార్టీ అధిష్టానం ఆయనకు టిక్కెట్ కేటాయిస్తే దారుణంగా ఓడిపోతారన్నారు. సత్తెనపల్లి నియోజకవర్గ వైసీపీ టిక్కెట్ కొత్త వారికి కేటాయించాలన్నారు. అంబటికి అధిష్టానం టిక్కెట్ కేటాయిస్తే ఓడించి తీరుతామని హెచ్చరించారు.

ఇంటిస్థలాల రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలి : ఆర్డీవో



రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో మురళీకృష్ణ

ముప్పాళ్ళ ఫిబ్రవరి 3 : ప్రభుత్వం నవరత్నాలు కార్యక్రమంలో భాగంగా ఇచ్చిన ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్‌ను వేగవంతం చేయాలని సత్తెనపల్లి ఆర్డీవో వి.మురళీకృష్ణ అన్నారు. మండలంలోని మాదల, ముప్పాళ్ళ గ్రామాల సచివాలయాలలో ఇంటి స్థలం రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీటీ లక్ష్మీప్రసాద్, ఆర్ఐలు కపిల్‌దేవ్, పవన్‌కుమార్ ఉన్నారు.

ఓటర్ల జాబితాలో తప్పులు లేకుండా చూడాలి

సత్తెనపల్లి రూరల్, ఫిబ్రవరి 3 : ఓటర్ల జాబితాను మరొకసారి క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు లేకుండా ప్యూరిఫికేషన్ చేయాలని బీఎల్‌వోలను సత్తెనపల్లి ఆర్డీవో మురళీకృష్ణ ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశపు హాల్‌లో శనివారం మండలంలోని బీఎల్‌వోలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎలక్షన్ కమిషన్ గైడ్‌లైన్స్ ప్రకారం ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, సవరణలు తదితర అంశాలపై ఆయన బీఎల్‌వోలకు అవగాహన కల్పించారు.

పల్నాడు వార్తలు

నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

అంధుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యక్రమం



లూయి బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న కలెక్టర్ శివశంకర్, డీఆర్‌వో కే వినాయకం, దివ్యాంగులు తదితరులు

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 3: దివ్యాంగులు, అంధుల సమస్యల పరిష్కారానికి పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి వినూత్న కార్యక్రమం శనివారం నిర్వహించారు. ప్రతినెల 4వ తేదీ దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్స్ అంధుల కోసం ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చి కలెక్టర్‌కు వినతి పత్రాలను అందజేశారు. తొలుత లూయి బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి, అనంతరం కలెక్టర్ శివశంకర్ లోతేటి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులను పిలిచి వెంటనే పరిష్కరించాలని సూచించి వారిలో భరోసా కల్పించారు. 70 మంది తమ అర్జీలను అందజేశారు. మంచి కార్యక్రమం నిర్వహించిన కలెక్టర్‌ను దివ్యాంగులు, అంధులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం సమావేశానికి విచ్చేసిన దివ్యాంగులకు భోజన వసతిని కల్పించారు. కార్యక్రమంలో డీఆర్‌వో కే వినాయకం, జిల్లా డిజేబుల్ వెల్ఫేర్ ఏడీ సువార్త, డీఎంహెచ్‌వో డాక్టర్ బీ రవి, డీసీహెచ్ఎస్ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని బాధితులకు ఆర్థిక సాయం



అగ్ని బాధితులకు ఆర్థిక సాయం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

బొల్లాపల్లి, ఫిబ్రవరి 3 : మండలంలోని రామాపురం గ్రామంలో ఇటీవల అగ్ని ప్రమాదం జరిగి సర్వం కోల్పోయిన అగ్ని బాధితులను పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు శనివారం గ్రామానికి చెందిన పల్లెబోయిన రామాంజీ, పల్లెబోయిన పేరయ్య ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. బియ్యం, వంట సామగ్రి, దుస్తులు, అందజేశారు. ఈ కార్యక్రమంలో పెమ్మసాని నాగేశ్వరరావు, గోవిందునాయక్, సంపతి మన్నెపల్లి, భూక్యా హనుమానాయక్, తిరుపతయ్య, బాబూరావు, పలువురు టీడీపీ నాయకులు ఉన్నారు.

కొద్ది రోజుల్లో వైసీపీ ఖాళీ ఖాయం

● ప్రత్తిపాటి వెంకటకుమారి



పార్టీలో చేరిన వారితో ప్రత్తిపాటి వెంకటకుమారి

చిలకలూరిపేట అర్బన్, ఫిబ్రవరి 3:ఏదో ఒక విధంగా మోసగాళ్ళు వస్తూనే ఉంటారు, మోసం చేయాలని చూస్తుంటారు, తస్మాత్ జాగ్రత్త, ఒక్కసారి ఒక్క అవకాశం అని ఏ విధంగా ప్రజలను మోసం చేసి ఏ విధంగా దోచుకొని వెళ్ళిపోయారో చూశారుగా అంటూ మాజీ మంత్రి ప్రత్తిపాటి సతీమణి వెంకట కుమారి వ్యాఖ్యానించారు. పట్టణంలోని 25వ వార్డులోని అంకమ్మ చెట్టు బజారులో వైసీపీని వీడి టీడీపీలో చేరిన పలువురిని వెంకటకుమారి కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ జగన్‌రెడ్డి ఒక్క అవకాశం అంటూ రాష్ట్రాన్ని రావణకాష్టం చేశారని, ప్రజలను ఎన్నో ఇబ్బందులకు గురి చేశారని, గత టీడీపీ హయాంలో రూ.4వేల కోట్లపై చిలుకు నిధులతో అభివృద్ధి చేసిన నాయకుడు ప్రత్తిపాటి పుల్లారావు అని, మనమందరం సంతోషంగా ఉండాలంటే టీడీపీ, జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రావాలని ఆమె అన్నారు.

ముగిసిన క్రీడా పోటీలు



ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలతో కలెక్టర్ శివశంకర్

నరసరావుపేట కల్చరల్, ఫిబ్రవరి 3: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు శనివారంతో ముగిశాయి. గత నెల 31వ తేదిన పట్టణంలోని స్థానిక డీఎస్‌ఏ స్టేడియం నందు జిల్లా స్థాయి పోటీలు ప్రారంభమయ్యాయి. కాగా ఈ పోటీలు శనివారం ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ శివశంకర్ లోతేటి పాల్గొని విజేతలకు ట్రోఫీలు అందజేశారు. కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

యువజనోత్సవాల్లో ఎన్ఈసీ విద్యార్థి

భారత ప్రభుత్వం మహారాష్ట్ర, నాశిక్ లో నిర్వహించిన 27వ నేషనల్ యూత్ ఫెస్టివల్ నందు నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగానికి ఫైనల్ ఇయర్ విద్యార్థి శనపతి అక్షయ్‌కుమార్ ఆంధ్రప్రదేశ్ నుంచి పల్నాడు జిల్లా ప్రతినిధిగా పాల్గొన్నారని కళాశాల వైస్ ఛైర్మన్ ఎంఎస్ చక్రవర్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాగా ఈ సమ్మిట్ నందు 28 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాల నుంచి యువత పాల్గొనగా ఆంధ్రప్రదేశ్ నుంచి తమ కళాశాల విద్యార్థి పాల్గొనడం ఆనందదాయకమని కళాశాల ఛైర్మన్ మిట్టపల్లి కోటేశ్వరరావు అన్నారు. కళాశాల సెక్రటరి మిట్టపల్లి రమేష్ బాబు అక్షయ్‌కుమార్‌ను, ప్రోత్సహించిన కంప్యూటర్స్ విభాగ అధిపతిని, ఫ్యాకల్టీని అభినందించారు.

ఆలయ నిర్మాణానికి రూ.25లక్షల విరాళం



దాత దండే బ్రహ్మానందంను సన్మానిస్తున్న సంఘం సభ్యులు

వినుకొండ, ఫిబ్రవరి 3: పట్టణంలోని కొండపై ఉన్న గంగాపార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి దేవాలయం పునఃనిర్మాణానికి ప్రముఖ పారిశ్రామికవేత్త స్పిన్నింగ్ మిల్ అధినేత దండే బ్రహ్మానందం రూ.25లక్షల చెక్కును వినుకొండ పట్టణ అభివృద్ధి సేవా సంఘం సభ్యులకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎంతో పురాతనమైన దేవాలయ నిర్మాణంలో అవకాశం కల్పించినందుకు స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పెండేల పుల్లారావు, పులిపాటి రామారావు, జాజుల మాల్యాద్రి, రెడ్డినగేష్, గంధం బాలిరెడ్డి, ములకా రామతులసీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

నరసరావుపేట లీగల్, ఫిబ్రవరి 3: మండలంలోని కాకాని గ్రామం లో తొమ్మిది సీసాల అక్రమ మద్యం కలిగి ఉన్న కేసులో నిందితుడైన అదే గ్రామానికి చెందిన అడపాల వెంకటప్పయ్యను శనివారం రాత్రి అరెస్టు చేసినట్టు నరసరావుపేట స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సీఐ నయనతార తెలిపారు. నిందితుడి నుంచి తొమ్మిది మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నామని, నిందితుడిని కోర్టులో ప్రవేశ పెట్టనున్నట్టు ఆమె తెలిపారు.

బాబు వస్తే రాష్ట్రానికి భరోసా.. యువతకు ఉద్యోగాలు

● భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ మంత్రి పుల్లారావు



భవిష్యత్తుకు గ్యారెంటీ పత్రాలను పంపిణీ చేస్తున్న ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట అర్బన్, ఫిబ్రవరి 3: తెలుగుదేశం పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చి చంద్రబాబు ముఖ్యమంత్రి ఐతేనే రాష్ట్రానికి భవిష్యత్తు, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలని మాజీ మంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఐదు సంవత్సరాల వైసీపీ పాలన చూశాక చంద్రబాబు అంటే అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ ఐతే జగన్ నిలువెత్తు మోసం, విధ్వంసానికి మారు పేరు అని ప్రజలే అనుకుంటున్నారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఉన్న లక్షల మంది నిరుద్యోగుల కళలు నెరవేరాలన్నా ఆగిపోయిన అమరావతి, పోలవరం, తిరిగి పట్టాలెక్కాలన్నా, పరిశ్రమలు, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు వచ్చి జీవన ప్రమాణాలు పెరగాలన్నా చంద్రబాబు సీఎం అవ్వాలని, ఇందుకోసం బటన్ నొక్కటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ప్రత్తిపాటి తెలిపారు. చిలకలూరిపేట మండలం గోపాళంవారిపాలెంలో నిర్వహించిన బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను, టీడీపీ మ్యానిఫెస్టోలోని సూపర్ - 6 పథకాల గురించి వివరించారు. గ్రామానికి చెందిన 20 ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు ప్రత్తిపాటి సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆయన ఆహ్వానించారు. అనంతరం నిర్వహించిన ప్రజావేదిక సభలో మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాల్లో అబద్దాలు, అరెస్టులు, అడ్డగోలు పనులు, హత్యలు, ప్రత్యర్థులపై కేసులు తప్పా జగన్ రాష్ట్రానికి చేసింది శూన్యం అన్నారు. విద్యుత్ చార్జీల నుంచి చెత్త పన్ను వరకు ప్రజల నెత్తిన లక్ష కోట్లకు పైగా భారం వేసిన ఘనుడు జగన్ అని దుయ్యబట్టారు. టీడీపీ హయాంలో ఒక్కసారి కూడా విద్యుత్ చార్జీలు పెంచక పోగా భవిష్యత్తులో తగ్గిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారని ప్రత్తిపాటి తెలిపారు.

నరసింగపాడు కొండపై రంగు రాళ్ళ కోసం తవ్వకాలు



కొండపై దొరికిన రంగు రాయి

నకరికల్లు, ఫిబ్రవరి 3: మండలంలోని నరసింగపాడు కొండప్రాంతంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు రంగు రాళ్ళను వెతుకుతున్నారు. నాలుగైదు రోజులుగా ఈ ప్రాంత ప్రజలతో పాటు సుదూర ప్రాంతాల నుంచి ఖరీదైన రాళ్ళ కోసం వెతుకులాడటం కన్పించింది. గతంలో త్రిపురాపురం కొండ వద్ద ఇలాగే ప్రజలు ఖరీదైన రాళ్ళు ఉన్నాయని ఆ ప్రాంతంలో వెతుకుతుండటంతో రెవెన్యూ, పోలీసు అధికారులు ఆ ప్రాంతానికి వెళ్ళి కౌన్సెలింగ్ ఇచ్చి పంపించిన విషయం తెలిసిందే. కాగా నరసింగపాడులోని కొండలున్న ప్రాంతంలో మరలా ఖరీదైన రాళ్ళ కోసం ప్రజలు అధికసంఖ్యలో వచ్చి రాళ్ళను ఏరుతున్నారు. ఏరుకున్న రాళ్ళను ఒక చోట గుట్టగా పోసి రంగు రాళ్ళను, విలువైన క్వార్ట్జ్ రకానికి చెందిన రాళ్ళను తీసుకువెళ్ళి మార్కెట్‌లో ఎంత ధర పలుకుతుందో తెలుసుకొనే ప్రయత్నం చేస్తున్నారు. కొన్ని రాళ్ళను అద్దాల తయారీ పరిశ్రమలో, కొన్నింటిని క్వార్ట్జ్, ఇతర రసాయన వస్తువుల తయారీలో వినియోగిస్తుండటం వల్ల వీటికి డిమాండ్ ఏర్పడిందని చెబుతున్నారు. ప్రభుత్వ అసైన్డ్ భూముల్లోనే ఇలాంటి తవ్వకాలు ఎక్కువగా జరుగుతున్నా అధికారులు ఎవరూ అటువైపు దృష్టి సారించక పోవటం పలు విమర్శలకు తావు ఇస్తుంది. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

చట్టపరమైన చర్యలు తీసుకుంటాం: ఎస్ఐ

ప్రభుత్వ స్థలాల్లో, కొండ ప్రాంతాల్లో రంగు రాళ్ళ కోసమని ఎవరైనా తవ్వకాలు జరిపితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ పీ రాంబాబు హెచ్చరికలు జారీ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ నరసింగపాడు కొండ ప్రాంతంలో రంగు రాళ్ళ కోసమని తవ్వకాలు జరుపుతున్నట్టు మాకు సమాచారం అందటంతో సిబ్బందిని ఆ ప్రాంతానికి పంపించామని, అప్పటికే అక్కడ ఉన్న ప్రజలు వెళ్ళి పోయారన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై బైండోవర్ నమోదు చేస్తామని ఎస్ఐ తెలిపారు.

డ్వాక్రా రుణాల చెల్లింపుల్లో యానిమేటర్ల అక్రమాలు

● సీపీఎం మండల కార్యదర్శి కేవీఆర్ మోహన్‌చంద్



నగదు చెల్లించిన ఆధారాలు చూపుతున్న బాధితులు

శావల్యాపురం, ఫిబ్రవరి 3: డ్వాక్రా రుణాల చెల్లింపుల్లో యానిమేటర్లు అక్రమాలకు పాల్పడుతూ మహిళలను నిలువునా మోసం చేస్తున్నారని, యానిమేటర్ల పనితీరును పర్యవేక్షించాల్సిన సీసీలు వారితో కుమ్మక్కై అక్రమాలకు మరింత ఆజ్యం పోస్తున్నారని సీపీఎం మండల కార్యదర్శి కేవీఆర్ మోహన్‌చంద్ ఆరోపించారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో శనివారం విలేకర్లతో మాట్లాడుతూ శావల్యాపురంలోని శ్రీరామ మహిళా గ్రూపులో సభ్యులుగా నున్న తన భార్య రత్నకుమారి వీవో పొదుపులో రూ.లక్ష రుణాన్ని తీసుకొని నెలకు రూ.5వేల చొప్పున చెల్లించుకొంటూ వచ్చిందని, చివరి 3నెలలు తాము చెల్లించిన నగదును యానిమేటర్ ముట్లూరి రాణి పొదుపులో జమ చేయకుండా సొంతానికి వాడేసుకొని పుస్తకంలో మాత్రం చెల్లించినట్లుగా రాసిందన్నారు. వడ్డీ ఎంతో చెబితే చెల్లిస్తామని తాము యానిమేటర్‌ను అడగ్గా ఆమె వడ్డీ తర్వాత చెల్లించవచ్చని చెప్పి, ఈవో పొదుపులో మరలా తమకు రూ.లక్ష రుణాన్ని మంజూరు చేయించిందని, దాన్ని కూడా 20 నెలలపాటు రూ.5 వేల చొప్పున తాము చెల్లించామన్నారు. కానీ యానిమేటర్ రెండోసారి కూడా నాలుగు కిస్తీలు పొదుపులో జమచేయలేదని, దానికి తోడు గ్రూపు సభ్యులకు తాము తీసుకొన్న రుణాన్ని సక్రమంగా చెల్లించడం లేదని అసత్య ప్రచారం చేసిందన్నారు. ఏపీఎం చొరవతో బ్యాంకు స్టేట్‌మెంట్ తీయగా తాము ఇంకా రూ.83వేలు చెల్లించాల్సి ఉన్నట్లు తేలిందని వాపోయారు. యానిమేటర్ చేస్తున్న అక్రమాలను సీసీ రమాదేవి పర్యవేక్షణ చేయకపోగా తమను పిలిపించి తీసుకొన్న రుణాలు చెల్లించకపోతే ఎట్లాగని పరుష పదజాలంతో దూషించిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామసంఘాల్లో నెలవారీ సమావేశాలు జరపడం లేదని, డ్వాక్రా పుస్తకాలు సకాలంలో రాయడం లేదని, పుస్తకాలు రాసినందుకు యానిమేటర్లు ఒక్కో మహిళ వద్ద రూ.100 వసూలు చేస్తున్నారని, డ్వాక్రా రుణాన్ని పొందిన గ్రూపు నుంచి రూ.1000 వసూలు చేస్తున్నారని, దీనిలో కొందరు సీసీలు కూడా కొంతవాటా పొందుతున్నట్లు విమర్శలున్నాయన్నారు. ఉన్నతాధికారులు స్పందించి రుణాల చెల్లింపుల్లో జరుగుతున్న అక్రమాలపై విచారణ చేపట్టి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

కుటుంబ వివాదాల నేపథ్యంలో వ్యక్తిపై దాడి

నరసరావుపేట లీగల్, ఫిబ్రవరి 3: కుటుంబ వివాదాల నేపథ్యంలో అతని కుటుంబసభ్యులు శనివారం పట్టణంలోని పనసతోటలో దాడి చేసి గాయపరిచారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మండలంలోని పెదతురకపాలెం గ్రామానికి చెందిన అలీ హసన్ అతని భార్య తరుపు బంధువులను తరచూ దూషించటంతో శనివారం ఉదయం పట్టణంలోని పనసతోటలో అలీ హసన్‌పై అతని భార్య, బావమరిదిలు దాడి చేశారు. ఈ దాడిలో అతని రెండు కాళ్ళకు, కుడి చేతికి గాయాలయ్యాయి. స్థానికులు బాధితుడిని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడి నుంచి రెండో పట్టణ పోలీసులు వాంగ్మూలం నమోదు చేసుకున్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

గోగులపాడులో పోలీసుల పల్లె నిద్ర

రొంపిచర్ల, ఫిబ్రవరి 3: గోగులపాడు గ్రామంలో రొంపిచర్ల పోలీసుశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి పల్లె నిద్ర కార్యక్రమాన్ని చేపట్టారు. ఎస్ఐ పాల్ రాజ్ రవీంద్ర మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. ఘర్షణలకు దిగితే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆర్థిక సాయం

చిలకలూరిపేట అర్బన్, ఫిబ్రవరి 3: పట్టణంలోని 34వ వార్డు సుగాలీకాలనీకి చెందిన వడితే సోంకుమార్‌నాయక్ ఇటీవల అకస్మాత్తుగా మరణించాడు. వారి కుటుంబానికి మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు సంతాపం వ్యక్తం చేసి ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారికి రూ.10వేలు ఆర్థిక సాయం పార్టీ నాయకుల ద్వారా శనివారం అందించారు. ఈ కార్యక్రమంలో మంగానాయక్, రమేష్‌నాయక్, అంజి నాయక్, మోతీబాయి, స్వాతీబాయి, కేశవనాయక్, గౌస్‌బాషా, చిన్న నాయక్, సత్యనారాయణ నాయక్ పాల్గొని సంతాపం తెలియజేశారు.

విధుల్లో చేరని ఎంపీడీవో

రొంపిచర్ల, ఫిబ్రవరి 3: ఎన్నికల బదిలీల్లో భాగంగా ఇటీవల ఉత్తర్వులు వెలువడ్డాయి. ఎంపీడీవోలను బదిలీ చేస్తూ అధికారులు ఆదేశాలను జారీ చేశారు. రొంపిచర్ల మండల ఎంపీడీవోగా పని చేస్తున్న కే మాధ్యూబాబు ప్రకాశం జిల్లా కొరిశపాడుకు బదిలీపై వెళ్లారు. గత నెల 31వ తేదీన ఆయన అక్కడ విధుల్లో చేరారు. రొంపిచర్ల మండలానికి కృష్ణా జిల్లా పమిడి ముక్కల నుంచి విఠల్‌పాల్ బదిలీ ల్లో భాగంగా ఇక్కడకు కేటాయించారు. ఐతే ఆయన బాధ్యతలను స్వీకరించలేదు. దీంతో ఎంపీడీవో పోస్టు ఖాళీగానే ఉండిపోయింది.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంచాలి

● ఎంపీపీ పీ ఝాన్సీ సాగర్

యడ్లపాడు, ఫిబ్రవరి 3 : రైతులకు పురుగు మందులు లేని వ్యవ సాయంపై అవగాహన పెంచేలా కార్యాచరణ చేపట్టాలని ఎంపీపీ పీ ఝాన్సీ సాగర్ అన్నారు. శనివారం యడ్లపాడులో మండల సమాఖ్య 15వ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ మండల సమాఖ్యను మరింత ఆర్థిక పురోగతి సాధించేందుకు అభివృద్ధి చేయాలన్నారు. సమాఖ్య అధ్యక్షురాలు ఆర్ సెల్వి మాట్లాడు తూ 2022 - 23 ఆర్థిక సంవత్సరానికి రూ.5.33 లక్షల నికర ఆదాయాన్ని సాధించిందన్నారు. కార్యక్రమంలో సమాఖ్య జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కే హనుమాన్ నాయక్, స్త్రీనిధి ఏజీఎం ఆర్ బుల్లయ్య, జీవన్ సీసీలు నాగేశ్వరరావు, హేమలత, పేరమ్మ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మహాసభను జయప్రదం చేయండి

వినుకొండ, ఫిబ్రవరి 3: నరసరావుపేటలో ఈ నెల 10వ తేదీన జరిగే రాష్ట్ర విద్యార్థి యువసేన జిల్లా మహాసభను జయప్రదం చేయాలని రాష్ట్ర విద్యార్థి యువసేన అధ్యక్షుడు సంపెంగుల రవికుమార్ అన్నారు. స్థానిక ఆర్ వీపై కార్యాలయం నందు మహాసభ పోస్టర్లు విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యార్థులకు తీరని అన్యాయం చేసిందని, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో వందలాది విద్యార్థులు విద్యకు దూరమయ్యారన్నారు. కార్యక్రమంలో రాచపూడి రాజు, తలారి నాగేంద్రబాబు, భవనాశి నరేంద్ర, మహేష్‌చారి తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాయపాలెం సచివాలయం ప్రారంభం

వినుకొండటౌన్, ఫిబ్రవరి 3: మండలంలోని తిమ్మాయపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామసచివాలయ బిల్డింగ్‌తో పాటు ఆర్‌బీకే, విలేజీ హెల్త్ క్లినిక్ సెంటర్లను ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని తెచ్చిన ఘనత సీఎం జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని, సచివాలయాల ద్వారా పాలన ప్రజల వద్దకు చేరిందని, సచివాలయాల్లో దర ఖాస్తు చేసిన వెంటనే వారి సమస్యల పరిష్కారానికి సచివాలయాలు ఎంతో దోహదపడుతున్నాయన్నారు. కార్యక్రమంలో అధికారులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన

చిలకలూరిపేట, ఫిబ్రవరి 3: 35వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా పట్టణంలోని ఆటో డ్రైవర్లకు శనివారం అవగాహన కల్పిస్తూ సదస్సును ఏర్పాటు చేశారు. మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ పీవీ నాగలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో ఆటో డ్రైవర్లు డ్రైవింగ్ చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే సంబంధిత ఆటో డ్రైవర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రహదారి భద్రత నిబంధనలను పాటించి అందరూ రక్షణతో మెలగా లని సూచించారు. సదస్సులో డాక్టర్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ కొర్రపాటి లక్ష్మీనారాయణ, అర్బన్ ట్రాఫిక్ ఏఎస్ఐ ప్రసాదు, వక్ఫ్ బోర్డు సభ్యులు మస్తాన్‌వలి పాల్గొన్నారు.

జాబ్ మేళాలో 160 మందికి ఉద్యోగాలు



అపాయింట్‌మెంట్ లెటర్లు అందజేస్తున్న అసిస్ట్ డైరెక్టర్ జాష్టి రంగారావు

చిలకలూరిపేట, ఫిబ్రవరి 3: స్థానిక అసిస్ట్ సంస్థలో శనివారం నిర్వహించిన జాబ్ మేళాలో 160 మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు లభించాయి. మొత్తం 250 మంది జాబ్ మేళాకు హాజరయ్యారు. సీడ్ ఏపీ, స్కిల్ సోనిక్స్ వారి సంయుక్త ఆధ్వర్యంలో పట్ట ణంలోని అసిస్ట్ సంస్థ ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళాను నిర్వహించారు. హీరో మోటార్స్, హెటిరో ల్యాబ్, పేటీఎం, పిట్రాన్, గ్రీన్‌టెక్, మెడ్+, అపెక్స్ సొల్యూషన్స్ డీమార్ట్, జోయాలుకాస్, తనిష్క్ జ్యూయలరీస్ తదితర సంస్థలు మేళాలో పాల్గొన్నాయి. ఉద్యోగాలకు ఎంపికైన వారికి అసిస్ట్ సంస్థ డైరెక్టర్ జాష్టి రంగారావు, అసోసియేట్ డైరెక్టర్లు కృష్ణ హరీష్, విష్ణుప్రియ అపాయింట్‌మెంట్ లెటర్లను అందజేశారు. కార్యక్రమంలో మూర్తి, సూర్యనారాయణ, రవిబాబు, రామారావు పాల్గొన్నారు.

దగా డీఎస్సీతో నిరుద్యోగ యువతను వంచించారు

● టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 3 : మెగా డీఎస్సీ అని చెప్పి దగా డీఎస్సీకి నోటిఫికేషన్ ఇచ్చి రాష్ట్రంలో నిరుద్యోగ యువతను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వంచించారని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు శనివారం ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 50,862 టీచర్ పోస్టులుంటే 6,100 పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వడం నిరుద్యోగులను వంచించడమేనన్నారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జగన్‌రెడ్డి కొత్త డ్రామాకు తెరలేపారని, నిరుద్యోగులను మరొకసారి వంచించి అధికారంలోకి రావడమే లక్ష్యంగా నోటిఫికేషన్ డ్రామాలాడుతున్నారని అన్నారు. నిరుద్యోగుల ఆశలపై నీళ్ళు చల్లి బొత్స కల్లబొల్లి మాటలు చెబుతున్నారని, ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ఏటా జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ, 2.32 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఎందుకు ఇవ్వలేదని? ప్రశ్నించారు. జగన్‌రెడ్డి నిర్వాహకం వల్ల దేశంలో 11శాతం నిరుద్యోగం ఉంటే రాష్ట్రంలో 24శాతం నిరుద్యోగం ఉందన్నారు. యువతను నమ్మించి అధికారంలోకి వచ్చి ఆంధ్రప్రదేశ్‌ను నిరుద్యోగ ఆంధ్రప్రదేశ్‌గా జగన్‌రెడ్డి మార్చారని ఎద్దేవా చేశారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక రాష్ట్రంలో 1742 మంది యువత ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.

స్థాన చలనం లేని పోలీసులను బదిలీ చేయాలి

నరసరావుపేట లీగల్, ఫిబ్రవరి 3: స్థాన చలనం లేకుండా పని చేస్తున్న పోలీసులను బదిలీ చేయాలని నరసరావుపేట టీడీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ చదలవాడ అరవిందబాబు శనివారం పల్నాడు జిల్లా అదనపు ఎస్పీ రాఘవేంద్రకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పోలీసులను బదిలీ చేయకుంటే వారు అధికార పార్టీకి అనుకూలంగా పని చేస్తారన్నారు. ఎన్నికల నాటికి ప్రభుత్వం అధికారులను బదిలీ చేయక పోవటం రాజ్యాంగ విరుద్ధం అన్నారు. బదిలీ చేయకపోతే ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదులు చేస్తామన్నారు. నియోజకవర్గంలో కొన్ని సంవత్సరాలుగా స్థాన చలనం లేకుండా పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులను రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బదిలీ చేయాలని కోరారు. లా అండ్ ఆర్డర్‌ను కాపాడాలంటే నియోజకవర్గంలో ఎన్నికలు సజావుగా సాగాలంటే పోలీసులను తక్షణమే బదిలీ చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

అనుమతి లేని ఆర్చీలు, విగ్రహాలను తొలగించాలి

● కలెక్టర్, కమిషనర్‌కు ఫిర్యాదుచేసిన డాక్టర్ చదలవాడ



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న డాక్టర్ చదలవాడ తదితరులు

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 3: పట్టణంలో అక్రమంగా ఏర్పాటు చేసిన ఆర్చీలు, విగ్రహాలను తొలగించాలని టీడీపీ నియోజవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు డిమాండ్ చేశారు. శనివారం ఈ మేరకు కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. నరసరావుపేట పట్టణంలో ఎస్ఎస్ఎన్ కళాశాల వెనుక వైపు పాల పాడు రోడ్డులో ఏర్పాటు చేస్తున్న ఆర్చీ, విగ్రహాలను తొలగించాలన్నారు. నిత్యం రద్దీగా ఉండే పాలపాడు వెళ్ళే రోడ్డులో ఆర్చీ, విగ్రహ ఏర్పాటు వల్ల ప్రజారవాణా వ్యవస్థకు ఆటంకం ఏర్పడి ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందన్నారు, పాలపాడు వైపు నుంచి వ్యవసాయ ఉత్పత్తుల తరలించే మిర్చి, పత్తి లోడులకు ఈ ఆర్చీ ఆటంకంగా మారుతుందని, ఆర్చీ, విగ్రహం ఏర్పాటు చేయడం వల్ల వాహనదారులు అయోమయానికి గురైయే ప్రమాదం ఉందన్నారు. ప్రజాప్రయోజనార్థం అక్రమంగా నిర్మించదల్చుకున్న ఆర్చి, విగ్రహ ఏర్పాటులను వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు గూడూరు శేఖర్, చింతిరాల బాలు, షేక్ మహమ్మద్ రఫీ, టీడీపీ నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ మాబు, శివప్రసాద్, హరికృష్ణ, రఫీ, పొత్తూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

జగన్‌రెడ్డి సభ కోసం ఇంటర్ పరీక్ష వాయిదా దారుణం

● టీడీపీ యువనాయకుడు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్



మాట్లాడుతున్న కడియాల లలిత్‌సాగర్

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 3: విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని, జగన్‌రెడ్డి సభకు ఇంటర్మీడియట్ పరీక్ష వాయిదా వేయడం దారుణమని నరసరావుపేట టీడీపీ యువ నాయకుడు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్ శనివారం ఒకప్రకటనలో అన్నారు. ముఖ్యమంత్రి సభ కోసం ఇంటర్మీడియట్ పరీక్ష వాయిదా వేసి విద్యార్థుల జీవితాలతో జగన్‌రెడ్డి ఆడుకుంటున్నారని అన్నారు. జగన్ మావ కాదని, సైకో మావ అని, జనాలను తరలించేందుకు బస్సులు కావాలనే ఉద్దేశంతో పరీక్షను వాయిదా వేయడమంటే విద్యావ్యవస్థలో ప్రమాద ఘటికలు మోగించ డమే అన్నారు. విద్యావ్యవస్థతో జగన్‌రెడ్డి రాజకీయాలు చేస్తున్నారని, సభ కోసం 5 లక్షల విద్యార్థుల పరీక్షలు వాయిదా వేయకూడదని ఈ ఫస్ట్ క్లాస్ స్టూడెంట్‌కు తెలియదా అని ఏద్దేవా చేశారు.

డీఎస్సీ పేరుతో నిరుద్యోగులను మోసం చేసిన సీఎం

● టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు నర్రా కిషోర్



నిరసన తెలియజేస్తున్న టీఎన్ఎస్ఎఫ్ నాయకులు

వినుకొండటౌన్, ఫిబ్రవరి 3: డీఎస్సీ పేరుతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిరుద్యోగులను మోసం చేశారని టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు నర్రా కిషోర్ అన్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహం వద్ద డీఎస్సీ పేరుతో నిరుద్యోగులను మోసం చేశారంటూ నిరసన దీక్ష చేపట్టారు. చెవ్వుల్లో పూలు పెట్టుకొని ఖాళీ విస్తరాకులతో వేలాడకట్టిన చేపలను చూపుతూ జగన్మోహన్‌రెడ్డి చేసిన మోసాలపై చేపట్టిన నిరసన పట్టణవాసులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో వీరగంధం ప్రశాంత్, శ్రీకాంత్, బ్రహ్మానాయుడు, నాగేశ్వరరావు, లక్ష్మణ్, శౌరిబాబు, బ్రహ్మం, మణికంఠ, గోపి తదితరులు పాల్గొన్నారు.

దేవానాయక్‌పై దాడిని ఖండించిన శ్రీనునాయక్

చిలకలూరిపేట, ఫిబ్రవరి 3: గుంటూరు చంద్ర రాజేశ్వరరావు నగర్‌కు చెందిన ఎస్టీ నాయకులు దేవానాయక్‌పై అక్కడి 26వ డివిజన్‌కు చెందిన కార్పొరేటర్ అనుచరులు మారణాయుధాలతో చేసిన దాడిని ఏపీ గిరిజన సంఘం ఐక్యవేదిక నాయకులు బీ శ్రీనునాయక్ శనివారం ఇక్కడ ఖండించారు. గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న దేవానాయక్‌ను ఆయన పరామర్శించారు. దాడికి బాధ్యులైన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేయలేదని ఆయన డిమాండ్ చేశారు.

విద్యార్థులకు రాజ్యాంగంపై అవగాహన కల్పించాలి

నాదెండ్ల, ఫిబ్రవరి 3 : విద్యార్థులకు రాజ్యాంగం పై అవగాహన కల్పించాలని ప్రధానోపాధ్యాయులు కృష్ణా నాయక్ అన్నారు. గణపవరం గ్రామంలోని కెల్లంపల్లి భద్రాచలం ఉన్నత పాఠశాలలో ఎంఎల్‌సీ కేఎస్ లక్ష్మణరావు రాసిన బాలల కోసం భారత రాజ్యాంగ ప్రవేశిక పుస్తకాలను 10వ తరగతి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిలకలూరిపేట రోటరీ క్లబ్ అధ్యక్షులు కాపు వెంకటరావు మాట్లాడుతూ ఇప్పటి వరకు సొలస పాఠశాలలో విద్యార్థులకు వెయ్యి పుస్తకాలను పంపిణీ చేశామన్నారు. సాంఘిక పరీక్షలో మంచి మార్కులు సాధించేందుకు ఈ పుస్తకం దోహద పడుతుందన్నారు. కార్యక్రమంలో పూర్వ అధ్యక్షులు తోటకూర వెంకట నారాయణ, ఉపాధ్యాయులు, కే కోటేశ్వరరావు, బాజీ బాబు, రసూల్, నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.